# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

గురువారం


04.12.2025


## దామెర గ్రామ రాజకీయాల్లో పెద్ద మార్పు

కాంగ్రెస్ మాజీ గ్రామ అధ్యక్షుడు సాతురి ప్రభాకర్ బీజేపీలో చేరిక

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 03:**


ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో గ్రామ రాజకీయాల్లో కీలక మలుపు తిరిగింది దామెర గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు సాతురి ప్రభాకర్ కేంద్ర అధికార పార్టీ బీజేపీలో చేరడం ద్వారా స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది బీజేపీ మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమటిరెడ్డి రాంబోపాల్ రెడ్డి సాతురి ప్రభాకర్‌ను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు గ్రామ అభివృద్ధికి బీజేపీ చేస్తున్న కృషి కేంద్రం తీసుకుంటున్న ప్రజాప్రయోజన కార్యక్రమాలు ఆకట్టుకోవడం వల్లే పార్టీలో చేరానని ప్రభాకర్ ఈ సందర్భంగా తెలిపారు రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ బలపడేందుకు సాతురి ప్రభాకర్ చేరిక కీలకంగా మారుతుందని పార్టీ నాయకులు పేర్కొన్నారు దామెర గ్రామంలో బీజేపీ శక్తి విస్తరణకు ఇది పెద్ద సంఘటనగా నాయకులు భావిస్తున్నారు ఈ కార్యక్రమంలో దామెర శక్తికేంద్ర ఇంచార్జ్ ఠాకూర్ శామ్ సింగ్ మాజీ సర్పంచ్ చల్ల రవీందర్ రెడ్డి మండల మాజీ ఉపాధ్యక్షులు అంబీర్ శ్రీనివాస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు



## నాడు అభివృద్ధి చేసింది మనమే, నేడు అభివృద్ధి చేసేది మనమే

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

గ్రామ అభివృద్ధి పట్ల ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ,గతంలో చేసిన సేవలతో పాటు నేడు మరింత వేగంగా అభివృద్ధి పనులను చేపట్టేందుకు కట్టుబడి ఉన్నామని గంగాధర గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి మడ్లపల్లి మంజుల– గంగాధర్ అన్నారు.గ్రామంలో ప్రాథమిక సదుపాయాల విస్తరణ,మౌలిక వసతుల పెంపు, పల్లె ప్రకృతి కార్యక్రమాల అమలు వంటి అంశాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంజుల గంగాధర్ వెల్లడించారు. ప్రజలకు మరింత చేరువవుతూ ప్రతి ఇంటి అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని పంచాయతీ పాలన సాగిస్తామని ఆమె పేర్కొన్నారు.గ్రామంలో ఇప్పటికే సాగిన అభివృద్ధి పనులు, ప్రజల సమస్యలపై తీసుకున్న చర్యలు, రాబోయే కాలంలో చేపట్టబోయే ప్రాజెక్టులు గ్రామ ప్రజల్లో ఆశావహాన్ని పెంచుతున్నాయి.గ్రామాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు నిస్వార్థంగా పనిచేస్తాం” అని మంజుల తెలిపారు.గతం నుంచి నేటి వరకు గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన నాయకత్వం ప్రజల విశ్వాసాన్ని మరింత బలపడేలా పనిచేస్తుందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.



## హిందూ దేవుళ్ళపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలకు తీవ్రంగా మండిపడ్డ బిజెపి నాయకులు

బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రతాపరామకృష్ణ

వేములవాడ బీజేపీ పట్టణ శాఖ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో బీజేపీ నేతలు మాట్లాడుతూ హిందూ దేవుళ్ళపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు తీవ్రంగా మండిపడ్డ బిజెపి నాయకులు ఈ సందర్భంగా ప్రతాపరామకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు కపట నాటకాలను మరొకసారి తేటతేల్లం చేస్తూ ముఖ్యమంత్రి హోదాలో ఉన్న రేవంత్ రెడ్డి హిందూ దేవుళ్ళ పట్ల వ్యంగంగా మాట్లాడడం సిగ్గుచేటు వెంటనే అదే దేవుళ్ళ చుట్టూ 108 ప్రదక్షిణలు చేసిన అతని పాపం పోదని అన్నారు రాష్ట్ర ఎన్నికల అప్పుడు మరి దేవుండ్ల పై ఆనలు వేసింది మర్చిపోయారని ఎద్దేవా చేశారు దైవం పట్ల అలా మాట్లాడినందుకు కర్మ ఫలితం అనుభవించక తప్పదని హితవు పలికారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## ప్రతి సమస్యకి స్పందించే ప్రజానాయకుడు

ఎగ్లాస్పూర్ సర్పంచ్ అభ్యర్థి జూపాక శ్రీనివాస్

**నిలగిరి వార్త , పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 3 :**



పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఎగ్లాస్పూర్ గ్రామంలో ఎప్పుడూ ప్రజల సమస్యలకు ముందుండే, విద్యార్థి ఉద్యమాలతో ప్రజాసేవ ప్రారంభించిన యువ నాయకుడు జూపాక శ్రీనివాస్ ఇప్పుడు సర్పంచ్ అభ్యర్థిగా ప్రజల ముందుకొచ్చారు. చిన్నప్పటి నుంచే సేవాభావంతో ఎదిగిన శ్రీనివాస్, విద్యా దశలోనే గ్రామ అభివృద్ధి, విద్యార్థుల హక్కుల కోసం పలు పోరాటాలు చేసిన వ్యక్తిగా గుర్తింపు పొందారు.గ్రామంలో ప్రతి సమస్యకు స్పందిస్తూ రోడ్లు, తాగునీరు, వెలుతురు, ఉద్యోగాలు, యువతకు అవకాశాలు వంటి అంశాలపై ఎన్నో కార్యక్రమాలు నిర్వహించిన శ్రీనివాస్, ఎల్లప్పుడూ ప్రజలకే అండగా నిలిచారు. “పని చూపించే నాయకత్వమే ప్రజలకు అవసరం” అనే నమ్మకంతో సర్వదా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.సర్పంచ్ అభ్యర్థిగా ప్రజలను ఆశీర్వదించాలని కోరుతూ, జూపాక శ్రీనివాస్ మాట్లాడుతూ “ నా ఊరు ఎగ్లాస్పూర్ అభివృద్ధే నా లక్ష్యం. గ్రామ ప్రజల ఆశీస్సులతో నాకు అవకాశం ఇవ్వండి. మీ ప్రతి సమస్యలో, మీ ఇంటి ముందే నిలబడి పరిష్కారం చూపే నాయకుడిని అవుతాను. అభివృద్ధి కోసం, పారదర్శక పాలన కోసం మీ ఒక్క ఓటు నాకు అండగా నిలవాలి” అని గ్రామ ప్రజలను అభ్యర్థించారు. ఎగ్లాస్పూర్ మరింత ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో జూపాక శ్రీనివాస్ ప్రజల ఆశీర్వాదం కోసం ఎదురుచూస్తున్నారు.

## జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవమును పురస్కరించుకుని కలెక్టరేట్ సమావేశ మందిరం లో మహిళా, పిల్లలు, వికలాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా సివిల్ జడ్జ్ నాగ రాణి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా శుభాకంక్షలు తెలుపుతూ జిల్లాలో దివ్యాంగుల కొరకు అనేక కార్యక్రమాలను నిర్వహిస్తు న్నట్లు తెలిపారు .ప్రతీ సంవత్సరం డిసెంబర్ 3న ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు .దివ్యాంగుల హక్కులు, గౌరవం, సమానత్వం సామాజిక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం కొరకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరు గుతుందని పేర్కొన్నారు.జిల్లాలోని దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలైన నెలసరి పింఛన్లు, సహాయక పరికరాలు, కృత్రిమ అవయవాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, స్వయం ఉపాధి రుణాలు, ప్రత్యేక విద్యా సదుపాయాలు వంటి కార్యక్రమాలు ద్వారా లబ్ది పొందుతున్నారన్నారు.దివ్యాంగులు ప్రతిభ, కష్టపడి పనిచేయగల శక్తి, సంకల్పబలం ద్వారా సమాజంలో అనేక రంగాలలో రాణిస్తున్నారని ఆయన అభినందించారు.జిల్లాలో ఈ సంవత్సరం లో వికలాంగులకు 68 స్కూటీ లు, లాప్ టాప్స్- 8 స్మార్ట్ ఫోన్స్-3 బ్యాటరి ట్రై సైకల్-12 మిని ట్రేడింగ్ ఆటో-2 హైబ్రిడ్ వీల్ చైర్-2 మొదలగు వాటి ప్రతిపాదనకు డైరెక్టర్ పంపడం జరిగిందని వికలాంగులకు ఆర్థిక పునరావాసం కొరకు 28 మందికి లోన్స్ మంజూరు చేయడం జరిగిoది.అదే విధంగా వికలాంగులను పెళ్లి చేసుకున్న వారికి అవార్డు కింద 15 మందికి 15 లక్షలు మంజురు, ప్రజావాణికి వచ్చే వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇస్తునట్లు వారికి ప్రత్యేక క్యూ లేకుండా డైరెక్ట్ గా పిర్యాదులు తీసుకుంటారని తెలియజేసారు.అదే విధంగా యుడిఐడి కార్డుల పంపిణి లో కామారెడ్డి జిల్లా మొదటి స్థానంలో ఉందని గుర్తుచేసారు.అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవం లో భాగంగా వికలాంగులకు ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు కలెక్టర్ చేతులమీదుగా బహుమతులను ప్రాధానం చేసారు. అదే విధంగా డ్వాక్రా గ్రూపు ద్వారా ఆర్థిక సహాయం పొంది లోన్ ను త్వరితగతిన పూర్తిచేసిన గ్రూప్ సభ్యులకు సన్మానించారు. దివ్యాంగులు ఆత్మగౌరవంతో, స్వయం ఆధారితంగా జీవించే సమాజ నిర్మాణమే మన లక్ష్యమన్నారు.అందరి సహకారంతో దివ్యాంగుల అభ్యున్నతి కోసం మరింత కృషి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి ప్రమీల జిల్లా గ్రామీణభివృది ఆధికారి సురేందర్ , అధికారులు వికలాంగుల సంఘాల నాయకుల సాయిలు, పోచవ్వ హరిసింగ్,బాలరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణ జాగ్రత్తలను పాటిస్తాం - జిఎం రాధాకృష్ణ

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ అధ్వర్యంలో రామకృష్ణాపూర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ఫేజ్ టూలో బుధవారం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. మంచిర్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ పి.చంద్రయ్య, జి. లక్ష్మణ్ ప్రసాద్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ టి.జీ. పి.సి.బి, ఆర్.ఓ నిజామాబాద్ తెలంగాణ పర్యావరణ కాలుష్య నియంత్రణ మండలి అధికారులు పర్యవేక్షణలో సమావేశం నడిచింది. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతు ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు తెలిపిన అమూల్యమైన అభిప్రాయాలను సింగరేణి యాజమాన్యానికి తెలియజేసి సానుకూలంగా స్పందించే విధంగా కృషి చేస్తానని అన్నారు. ప్రజలకు తాగునీటి వసతులు మెరుగుపరిచేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పర్యావరణ పరిరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలను తప్పకుండా పాటిస్తామని అన్నారు. ప్రభావిత ప్రాంతాల్లో త్వరలో మెడికల్ క్యాంప్ లను ఏర్పాటు చేస్తున్నట్లు హామీ ఇచ్చారు. స్థానికంగా అభివృద్ధి పనుల కోసం ప్రత్యేక నిధులను సంస్థ ఆదేశాలతో కేటాయిస్తామని హామీ ఇచ్చారు. శాంతిఖని వాసులు తెలియజేసిన ప్రతి ఒక్కరి అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకొని యాజమాన్యంతో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని అన్నారు. బెల్లంపల్లి ఎసిపి రవి కుమార్ నేతృత్వంలో మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి అధ్వర్యంలో సహకరించిన పోలీస్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది, పట్టణ ప్రజలకు, యూనియన్ నాయకులు, ప్రజా ప్రతినిధులకు సింగరేణి యాజమాన్యం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ఎస్ ఓ టు జి ఎం జి.ఎల్ ప్రసాద్, పి తిరుపతి రీజినల్ ఆఫీస్ నిజామాబాద్, ఆర్.డి.ఓ సి.ఎస్ శ్రీనివాస రావు, బి సైదులు జిఎం ఎన్విరాన్మెంటల్ కార్పొరేట్, కె. రఘు కుమార్ జనరల్ మేనేజర్ సేఫ్టీ బెల్లంపల్లి, తహశీల్దార్ సతీష్ కుమార్ శర్మ, మున్సిపల్ కమిషనర్ జి.రాజు, ఎస్ఐ జి. రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు పల్లె రాజు, సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య, ఎండి.అబ్దుల్ అజీజ్, సిపిఐ నాయకులు రామడుగు లక్ష్మణ్, మిట్టపల్లి శ్రీనివాస్, హెచ్.ఎం.ఎస్ నాయకులు పార్వతి రాజిరెడ్డి, జక్కుల శ్రీనివాస్, ఐ.ఎన్.టి.యు.సి నాయకులు కాంపల్లి సమ్మయ్య, బి.ఆర్ ఎస్ నాయకులు మేడిపల్లి సంపత్, రాజా రమేష్, బిజెపి నాయకులు బంగారు వేణుగోపాల్, సి.పి.ఎం నాయకులు ఎస్. వెంకటస్వామి, బి.ఎం ఎస్ నాయకులు రమేష్ పాల్గొన్నారు.




## నలుబై కోట్ల మంది కోసం నాలుగు చట్టాలు - యాదగిరి సత్తయ్య

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణ ప్రెస్ క్లబ్ కేంద్రంగా బుధవారం బి.ఎం.ఎస్ నాయకులు డి.రమేష్ అధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న బి.ఎం.ఎస్ యూనియన్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య మాట్లాడుతు కార్మిక సంఘాల ముసుగులో రాజకీయ ప్రేరేపిత సంఘాలు రాజకీయ ప్రయోజనాల కోసం కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నాయి అని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన కార్మిక చట్టాలు వల్ల నలుబై కోట్ల మంది కార్మికులకు మేలు చేస్తాయని స్పష్టం చేశారు. ఆదర్శవంతమైన, చరిత్రాత్మకమైన చట్టాలను అసంఘటిత, వలస, గిగ్, ఫ్లాట్ ఫారం అనధికార రంగాల కార్మికులకు ఎంతో భద్రత లభిస్తుందని దుర దృష్టితో ప్రధాని నరేంద్ర మోదీ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. గుర్తింపు కాదు కదా కనీసం వైద్య సదుపాయాలకు నోచుకోని కార్మికులు, శ్రామికులు అనేక సదుపాయాలు పొందు తారని అన్నారు. 49 కార్మిక చట్టాలను 4 చట్టాలుగా సవరించడం అనేది కార్మిక హక్కుల పరిరక్షణ, సంస్థల సంరక్షణ, పరిశ్రమల ప్రగతి దేశ అభివృద్ధి కోసం అని చట్టాలను భారత్ దేశ ప్రజానీకం అభినందిస్తుందని జాతీయ సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బి.ఎం.ఎస్ స్వాగతిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పై దేశంలో ఎక్కడ లేని విధంగా కేవలం సింగరేణి ప్రాంతంలో కొందరు కావాలని విషపు ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కె. శ్రీనివాస్ రాజు, ప్రదీప్ కుమార్, ఉదయ్ కుమార్, విద్య శ్రీనివాస్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు...




## స్కూల్ పై చర్యలు తీసుకోవాలి

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

ఒడిసి హై స్కూల్ నడిపిస్తున్న స్కూల్ యాజమాన్యంపాఠశాల పక్కనే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఉన్నా కూడా నిర్లక్ష్యంతో విద్యార్థుల ప్రాణలతొ చెలగాటం ఆడుతున్న పర్మిషన్ లేని ఒడిసి హై స్కూల్ యాజమాన్యంలి అనుమతిలేని ఒడిసి హై స్కూల్ ఒడిసి హై స్కూల్ వెంటనే మూసివేసి విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్న యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి సిపిఐ ( ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా)పిడిఎస్యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ డిమాండ్ సందర్భంగా సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ (ప్రజా పంథా) పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ మాట్లాడుతూ...గత కొన్ని సంవత్సరాల నుండి అనుమతి లేని ఒడిసి హై స్కూల్ వెంటనే అక్కడినుండి కాలి చేయించి విద్యార్థుల జీవితాలను కాపాడాలని సంబంధించిన విద్యుత్ అధికారులు ట్రాన్స్ఫార్మర్ను స్కూల్ పరిధిలో ఉన్న నుండి వేరే దగ్గరికి మార్చాలి అనుమతి లేనిఒడిసి హై స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకొని పాఠశాలను మూసి వేయించాలి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వల్ల పిల్లలకు ప్రమాదం ఉంది షెడ్ బ్యాక్ జరగాలి సంబంధించిన మున్సిపల్ అధికారులు మరియు విద్యుత్ అధికారులు తక్షణమే పాఠశాల యాజమాన్యానికి నోటీసులు ఇచ్చి ఆ పాఠశాలను కాలి చేయించాలి. విద్యార్థుల జీవితాలకు న్యాయం చేయగలరు అనుమతి లేని పాఠశాలలు పర్యవేక్షణ చేసి విచారణ చేసి గుర్తించి సీజ్ చేయాల్సిందిగా కోరుతున్నాము.అనుమతి లేని నిబంధనలకు విరుద్ధంగా ఉన్న పాఠశాల ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సంబంధించిన అధికారులకు హెచ్చరిస్తున్నాము. కార్యక్రమంలో జిల్లా నాయకులు అంజి, శేఖర్, అశోక్ , రాము శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు




# నిజాంపేట్ కార్పొరేషన్ లో అర్ధరాత్రి వరకు పనులు చేస్తున్న అధికారుల పై చర్యలు తీసుకోవని - కలెక్టర్ కు ఫిర్యాదు

## నిజాంపేట్ కార్పొరేషన్ కమిషనర్ పై చర్యలకు డిమాండ్

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

నిజాంపేట్ కార్పొరేషన్ లో నిబంధనలకు విరుద్ధంగా అర్ధరాత్రి వరకు కమిషనర్ మరియు ఇతర అధికారులు తప్పుడు ప్రాపర్టీ అసెస్మెంట్లు మరియు సివిల్ వర్క్ సంబంధించిన ఎంబి బుక్ బిల్స్ ఎంట్రీ మరియు అకౌంటెంట్ పాత తేదీలతో బిల్లులు చెల్లించడం వంటి చర్యల వల్ల అవినీతి మరియు ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్న కమిషనర్ రెవెన్యూ, ఇంజనీరింగ్, అకౌంటెంట్పై అధికారులపై సిసి ఫుటేజ్ ఆధారంగా విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలనికలెక్టర్ కార్యాలయము లో ఆకుల సతీష్ టీమ్ పిర్యాదు చేశారు. ఈసందర్బగా వారు మాట్లాడుతూ, నిజాంపేట్ కార్పొరేషన్ జిహెచ్ఎంసి నందు విలీనం చేస్తారని ప్రతిపాదన వచ్చిన రోజు నుండే నిజాంపేట్ కమిషనర్ మరియు రెవెన్యూ అధికారి మరియు ఇంజనీరింగ్ సెక్షన్ మరియు అకౌంట్ సెక్షన్ అధికరులు కార్పొరేషన్ సంబంధించిన ప్రజాధనం దుర్వినియోగం చేయడమే కాకుండా, అవినీతి అక్రమాలకు పాల్పడుతూ, నిబంధనలకు విరుద్ధంగా అర్ధరాత్రి రెండు గంటల వరకు మరియు ఆదివారం రోజు కూడా ఫైల్స్ మొత్తం క్లియర్ చేయడమే కాకుండా సివిల్ వర్క్ కు సంబంధించి ఎంబి బుక్కులు మరియు బిల్స్ పూర్తికాకుండా, నాణ్యత ప్రమాణాలు టెస్టు పూర్తి కాకుండా, కంప్యూటర్లో ఎంట్రీ చేయడమే కాకుండా, అకౌంటెంట్ పాత తేదీలతో చెక్కులు మరియు పేమెంట్లు చేయడం జరుగుతుంది. అంతేకాకుండా రెవెన్యూ సెక్షన్ నందు అక్రమ నిర్మాణానికి ప్రాపర్టీ అసెస్మెంట్ మరియు ఇంటి నెంబర్ కేటాయించడం పేరు నమోదు అక్రమ మార్గంలో చేస్తున్నారు. ఈ విధంగా కార్పొరేషన్ ఆదాయ వనరులకి నష్టం కలిగించడమే కాకుండా, అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు. గత ఐదు రోజులుగా కార్పొరేషన్ నందు కమిషనర్ మరియు రెవెన్యూ అధికారి ఇంజనీరింగ్ సెక్షన్ డిగ్రీ అకౌంటెంట్ వంటి డిపార్ట్మెంట్ చెందిన ఉద్యోగులందరూ అర్ధరాత్రి వరకు పని చేస్తూ, అన్ని పనులను జీహెచ్ ఎంసిలో విలీనం కాకుండానే చక్కబెడు తున్న వైఖరిపై ఆధారాలతో సహా కమిషనర్ /ఆర్వో/ ఇంజనీరింగ్/అకౌంట్ అధికారులను నిలదీయడం జరిగింద న్నారు. నిన్న రాత్రి 8 గంటలకి కమిషనర్ ఫైల్స్ మీద సంతకం పెట్టడం కాకుండా రెవెన్యూ ఆఫీసర్ దగ్గర ప్రాపర్టీ అసెస్మెంట్లు /ఇంటి నెంబర్ల కేటాయింపు పనులు ఇంజనీరింగ్ సెక్షన్లో కాంట్రాక్టర్లే దగ్గరుండి ఎంబి బుక్ మరియు సివిల్ వర్క్ బిల్స్ ఎంట్రీ చేయడం కాకుండా అకౌంటెంట్ సివిల్ పేమెంట్స్ చెక్కులు మంజూరు చేయడం వంటి చర్యలు అవినీతి అక్రమాలకు నిదర్శనం. అంతేకాకుండా నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా రాత్రులు పనిచేస్తున్న అధికారులపై మరియు వారితో పని చేయిస్తున్న మున్సిపల్ కమిషనర్ పై పూర్తిస్థాయిలో సిసి ఫుటేజ్ ఆధారంగా గత ఐదు రోజులుగా రెవెన్యూ సెక్షన్, ఇంజనీరింగ్ సెక్షన్, అకౌంటెంట్ సెక్షన్ నందు జరిగిన వివిధ కార్యక్రమాలపై విచారణ జరిపి, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని మరియు కార్పొరేషన్ నందు అవినీతి అక్రమాలకు తావు లేకుండా నిధులను పరిరక్షించాలని మరియు కమిషనర్ చెకవర్ ని తక్షణమే రద్దు చేయాలని మరియు రికార్డ్ లన్ని కూడా స్వాధీనం చేసుకోవాలని మరియు అర్ధరాత్రి వరకు పనిచేస్తు అక్రమాలు పాల్పడుతున్న దానిపై విచారణ జరపాలని మా యొక్క మనవి. నిజాంపేట్ కార్పొరేషన్ కమిషనర్ మరియు ఇతర అధికారులు గత 5 రోజులుగా నిబంధనలకు విరుద్ధంగా అర్ధరాత్రి వరకు కార్పొరేషన్ కార్యాలయంలోనే ఉండి అవినీతి అక్రమాలకు మూలమైన ఫైల్స్ను పూర్తి చేయడంపై సిసి ఫుటేజ్ ఆధారంగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి. విలీనం అని ప్రభుత్వం ప్రకటించిన తర్వాతి నుండి నిజాంపేట్ కార్పొరేషన్ లో కమిషనర్, ఇంజనీరింగ్ విభాగం లోని ఏ ఈ ప్రవీణ్ మరియు డిప్యూటీ ఇంజనీర్లు, అకౌంట్స్ని కమి షనర్కు ముఖ్య అనుచరుడైన మునిం, రెవెన్యూ ఆఫీసర్ రమేష్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు సుబాష్ మధు, జంగయ్య గార్లు కార్పొరేషన్ లో గత కాలంగా ములకు పడ్డ ఫైల్స్ అన్నింటిని


3/12/25
To,
The District Collector,
Medchel District, Telangana
Respected sir/madam
కలెక్టర్ కార్యాలయము
03 DEC 2025
మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ.

రాత్రి పగలు అని తేడా లేకుండా భారీగా లంచాలు తీసుకుంటూ పూర్తి చేస్తున్నారు. రెవెన్యూ సెక్షన్లో అసెస్మెంట్ లు రాత్రి పగలు చేస్తున్నారు ఈ వారం రోజులలో ఎన్ని అసెస్మెంట్లు చేశారో పూర్తి వివరాల పరిశీలించాలి మరియు సీడి ఎం ఎ ద్వారా సంబంధిత ఇంటి నెంబరును విచారణ చేసి ఎన్ని డబ్బులు వసూలు చేశారో విచారణ జరపాలన్నారుఇంజనీరింగ్ సెక్షన్ లో గత పది రోజులుగా పక్కన పెట్టిన పనులు నాణ్యత లేకుండా పూర్తి చేసి పాత డేట్స్ లో ఎంబీ బుక్కులు రికార్డు చేసి వెంటనే 10% కమిషన్ మునీం ద్వారా వసూలు చేస్తూ చెక్కులు విడుదల చేస్తున్నారు, ఏ ఈ ప్రవీణ్ మరియు డిప్యూటీ ఇంజనీర్లు అర్ధరాత్రి వరకు

# కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

## తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అధికారం లోకి వస్తే ప్రస్తుతం ఇస్తున్న పింఛన్‌లను పెంచుతామని ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పెన్షన్ల పెంపు అంశం విస్మరించా రనితెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి ఆరోపించారు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి విలేఖరులకు అందజేసిన ఒక ప్రకటనలో అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అయనా పింఛన్ పెంపు లేకపోగా.. ఉన్న పింఛన్‌లు ఎప్పుడు వస్తున్నాయో తెలియని పరిస్థితి నెల కొంది. దివ్యాంగులకు పింఛన్ పెంపు అమలు చేయకుండా ముఖ్యమంత్రి దగా చేస్తున్నాడని తెలిపారు. మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం దివ్యాంగులకు తక్షణమే రూ. 6వేల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సామాజికంగా వెనుకబడిన వర్గాలకు ఆర్థిక భరోసా కల్పించే పెన్షన్ పథకాలు కేవలం రాజకీయ వాగ్దానాలకే పరిమితం కాకుండా, నిత్యజీవనంలో అవసరమైన మద్దతు కావాలని వారికి అండగా నిలవాలని స్పష్టం చేశారు. కాంగ్రెస్ సర్కార్ వికలాంగ సమాజంపై చిన్నచూపు చూస్తుందన్నారు. వారి సమస్యలపై నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని అని అన్నారు. ఆధునిక ఉపకరణాల పంపిణీ, ప్రత్యేక ఉపాధి కోటా వంటి హామీలు గాలిలో కలి శాయని ఆవేదన వ్యక్తం చేశారు. దివ్యాం గులు సమాన హక్కులు, గౌరవం, అవకా శాలు పొందేలాప్రజా ప్రభుత్వం వెంటనే స్పందించి ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో పింఛన్ పెంపుపై ఇచ్చిన హామీనీ ఇప్పటికైనా వెంటనే అమలు చేయాలని పాండు రంగారెడ్డి డిమాండ్ చేశారు.



# మొబైల్ ఫోన్ పోయిన,చోరికి గురైనా సిఈఐఆర్ అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

జిల్లా పరిధిలో పోగొట్టుకున్న చోరికి గురైన 65 మొబైల్ ఫోన్లను (సుమారు 60 లక్షల రూపాయల విలువగల) బాధితులకు అందజేతజిల్లాలో ఇప్పటి వరకు 2183 ఫోన్లను గుర్తించి బాధితులకి అందజేయడం జరిగింది. జిల్లాల్లో మొబైల్ ఫోన్ల రికవరీ శాతం 83%: జిల్లా ఎస్పీ మహేష్ బి గితే. రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేసి జిల్లాలో గత కొన్ని రోజుల నుండి పోయిన చోరీకి గురైన సుమారు 60 లక్షల రూ. విలువ గల 65 ఫోన్ల ఆచూకీ మన రాష్ట్రంలోనే కాకుండా పొరుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుండి రికవరీ చేసి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా సంబంధిత మొబైల్ ఫోన్ల యజమానులకి అందజేయడం జరిగింది ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో. మొబైల్ ఫోన్ లేనిదే ఒక చిన్న లావాదేవీ కూడా చేయలేని, మన యొక్క విలువైన సమాచారం బ్యాంక్ అకౌంట్స్, పాస్ వర్డ్స్ వంటివి మొబైల్ లో సేవ్ చేసి పెట్టుకుంటారని తెలిసిన నేరగాళ్లు మొబైల్ దొంగిలించి,వీక్ పాస్ వర్డ్స్ లను బ్రేక్ చేసి ఫోన్ పే,గూగుల్ పే తదితర మద్యమాల ద్వారా కనుక్కోవచ్చని తెలిపారు.



# శ్రీ రాజరాజేశ్వర కార్పెంటర్ సేవ్ సోసైటీ ఆధ్వర్యంలో కాసోజు శ్రీకాంతాచారి 16 వ వర్ధంతి వేడుకలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో శ్రీరాజరాజేశ్వర కార్పెంటర్ సేవ్ సోసైటీ వేములవాడ సంఘ భవనంలో తెలంగాణ తొలి అమరుడు విశ్వబ్రాహ్మణ ముద్దుబిడ్డ కాసోజు శ్రీకాంతాచారి 16 వ వర్ధంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళులు అర్పిం చడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు బాగోజి ఆంజనేయులు చారి జిల్లా ప్రధాన కార్యదర్శి సనుగుల సత్యం చారి నాయకులు దర్శనాల రాములు రామలింగం కంచర్ల రమేష్ దర్శనాల రాజు వేములవాడ వీరాచారి శ్రీరాముల రమేష్ సనుగుల రవిచారి తడిగొప్పల భూమేష్ తదితరులు పాల్గొన్నారు.



# 75 ఏళ్ల వృద్ధ మహిళపై భారీ అండాశయ గడ్డ ఓవరియన్ సిస్టు శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించిన

## వరంగల్ సికేం గవర్నమెంట్ వెటర్నటి ఆస్పత్రి వైద్య బృందం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ప్రసూతి స్త్రీరోగ విభాగాధిపతి డా. స్వరూప మార్గదర్శకత్వంలో, హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. లక్ష్మీదేవి పర్యవేక్షణలో, అసోసియేట్ ప్రొఫెసర్ డా. జ్యోతిర్మయి నాయకత్వంలో సీనియర్ రెసిడెంట్లు డా. జారా, డా. స్నేహ రెసిడెంట్లు డా. మౌనిక, డా. అఖిల, డా. నమ్రత, డా. సుష్మిత, డా. చిన్మయి, డా. షబీనా లతో పాటు స్క్రబ్ నర్సులు సౌజన్య, సుగుణలతో కూడిన సర్జికల్ బృందం శస్త్రచికిత్స నిర్వహించింది. దాదాపు రెండేళ్లుగా పొత్తికడుపు ఉబ్బడుతూ, నడవడం, రోజువారీ పనులు చేయడం కష్టంగా మారినా, వయసు అధికం కారణంగా చాలాసంఖ్యలో ఆసుపత్రులు శస్త్రచికిత్సకు ముందుకు రాకపోవడంతో, రోగిని చివరకు సీకేఎం హాస్పిటల్‌కి రిఫర్ చేశారు. అనస్థీషియా విభాగానికి చెందిన ప్రొఫెసర్ డా. బేబీ రాణి నేతృత్వంలో డా. యాస్మిన్ అంజమ్, డా. సైఫ్, డా. రమేష్‌లతో కూడిన అనస్థీషియా బృందం శస్త్రచికిత్స మొత్తం సమయంలో నిశితంగా పర్యవేక్షిస్తూ రోగిని సురక్షితంగా ఉంచింది. సుమారు 30 ఐ 35 సెంటీమీటర్ల పరిమాణం, దాదాపు 5 కిలోల బరువు గల అండాశయ గడ్డను పూర్తిగా తొలగించగా, శస్త్రచికిత్స తరువాత రోగి పరిస్థితి స్థిరంగా ఉండి, ఐసియులో వైద్యుల పర్యవేక్షణలో ఆరోగ్యం మెరుగుపడుతోంది.



# మహా పాదయాత్ర స్వాములను సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు

**నీలగిరి వార్త డిసెంబర్ 03 వనపర్తి జిల్లా ప్రతినిధి**

వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీ దగ్గర నుండి గత నెల లో ఇరుముడి కట్టుకొని శబరిమలై వరకు మహా పాదయాత్ర గా వెళ్లిన అరవింద్ స్వామిని,కార్తీక్ స్వాములు పాదయాత్రతో 30 రోజులపాటు శబరిమలై వరకు నడుచుకుంటూ వెళ్లి స్వామివారిని దర్శించుకుని,బుధవారం పెబ్బేరు శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయం కు రాగా... వారు చేసిన యాత్ర విశేషాలు ముచ్చటించి... కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. వారి అనుకున్న కోరికలు నెరవేరి అయ్యప్ప స్వామి అనుగ్రహం వారిపై వారి కుటుంబ పై ఉండాలని అయ్యప్ప స్వాములు దీవించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి వడ్డే ఈశ్వర్ గురుస్వామి,తిమ్మాపూర్ నారాయణ గురు స్వామి,వీర బొజ్జా గురుస్వామి,మేకల ఎల్లయ్య గురుస్వామి,సత్యానంద రెడ్డి గురు స్వామి,జి.బాలవర్ధన్ గురు స్వామి,టి.ఎన్ ఎల్లారెడ్డి గురు స్వామి తదితర స్వాములు పాల్గొన్నారు.



# మక్త మహబూబ్ లో అక్రమ నిర్మాణాలను సీజ్ చేసిన జి హెచ్ ఎం సి అధికారులు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**




మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్త మహబూబ్ పేట్ లో 44 సర్వే నెంబర్ లో అనుమతి లేకుండా ఐదు అంతస్తుల అక్రమ నిర్మాణాలను జిహెచ్ఎంసి అధికారులు సీజ్ చేసారు, విచ్చలవిడిగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే ఆ నిర్మాణాలను తక్షణమే సీజ్ చేయాలని కోరుతూ హైకోర్టు 44 సర్వే నెంబర్లు పై డివిజన్ బెంచ్ ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్ట వద్దని ఆర్డర్ ఉన్నప్పటికీ అక్రమ దారులు ఎలాంటి అనుమతులు లేకుండా ఐదు, ఆరు అంతస్తులు 100 గజాల్లో ఏడు ఫ్లోర్లు కూడా నిర్మిస్తూ నాణ్యత లేని భవనాలను కడుతూ తక్కువ ధరకు అమ్మి ప్రజలను మోసం చేస్తున్నారు, కాబట్టి నిర్మాణంలో ఉన్న అక్రమ భవనాలను కూడా సీజ్ చేయవలసిందిగా స్థానికులు కోరుతున్నారు. ఇకపై ఎలాంటి అనుమతి లేకుండా అక్రమ నిర్మాణాలను చేపడితే వారిపై వారిపై కఠిన చర్యలు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా అధికారులు తెలియజేశారు.

# కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకం

## బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

ఈరోజు 131- కుత్బుల్లాపూర్ డివిజన్ వెంకటేశ్వర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకటేశ్వర నగర్ అభివృద్ధిలో నూతన సంక్షేమ సంఘం సభ్యులు భాగస్వామ్యులై ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు మధ్య వారధిగా ఉండి కాలనీ అభివృద్ధికై కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు నాగదీప్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మనోహర్ ముదిరాజ్, కోశాధికారి జ్ఞానేశ్వర్ గౌడ్, సలహాదారులు చంద్ర గౌడ్, సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జీ.రాజేశ్వర్ సింగ్, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్, కార్యనిర్వాహక కార్యదర్శి ఆంజనేయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నూతనంగా ఎన్నికైన వెంకటేశ్వర నగర్ కాలనీ ఆభ్యులను అభినందించిన బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ లో ఇటీవల నిర్వహించిన కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికల్లో గణ విజయంతో కాలనీ సభ్యులను బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి. అభినందించారు. అధ్యక్షులుగా విజయం సాధించిన సోదరుడు బాసుపల్లి నాగదీప్ గౌడ్ కి, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన జి. మనోహర్ కి, ట్రెజరర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్. జ్ఞానేశ్వర్ గౌడ్ కి మరియు వారి ప్యానెల్ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి నూతన కమిటీ కాలనీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ, కాలనీలోని సమస్యలను వేగంగా పరిష్కరించి, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆకాంక్షించిన బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి. ఈ కార్యక్రమం లో రాజాసింగ్,వినోద్ కుమార్ గౌడ్,సర్దార్,శంకర్,ఐలయ్య, అశోక్,శ్రీనివాస్, జీవన్ గౌడ్,సురేందర్ రెడ్డి,శేఖర్,సందీప్ రెడ్డి,చాన్ పాషా తదితరులు పాల్గొన్నారు.




## అఖిల భారత యాదవ్ మహాసభ సెక్రటరీ మహేందర్ యాదవ్ నివాసంలో అల్పాహారవిందు.. పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్..

సన్మానించిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్, బోయిన్ పల్లి కార్పొరేటర్ నరసింహ యాదవ్.

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

అఖిల భారత యాదవ్ మహాసభ నేషనల్ సెక్రటరీ మహేందర్ యాదవ్ ఆహ్వానం మేరకు ఆయన నివాసంలో అల్పాహారం కార్యక్రమంలో పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్. అల్పాహార విందు కార్యక్రమానికి వచ్చిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్, బోయిన్ పల్లి కార్పొరేటర్ నరసింహ యాదవ్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువ లతో సత్కరించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీల సమస్యలు పరిష్కారానికి నోచుకొనేలా అసెంబ్లీలో చర్చించాలని కోరారు. యాదవ్, బీసీ యువత ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను ఆదర్శంగా తీసుకుని రాజకీయాల్లోకి రావాలని కోరారు. అనంతరం కరీంనగర్ జిల్లా యాదవ్, బీసీ సంఘాల నాయకులు పాల్గొని నవీన్ యాదవ్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ్ మహా సభ రాష్ట్ర కార్యదర్శి దొంతి బోయిన శ్రీనివాస్ యాదవ్, బీసీ నాయకులు అందెల కుమార్ యాదవ్, యాదవ్, బీసీ సంఘాల నాయకులు, మహేందర్ యాదవ గేటెడ్ కమ్యూనిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## కాలనీ మధ్యలో అక్రమ వైన్‌షాప్ నిర్మాణం

### అనుమతులు లేకుండా నిర్మాణం -స్థానిక వాసుల ఆందోళన..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త:**

కొండాపూర్ రాజరాజేశ్వరి నగర్‌లో అక్రమంగా సాగుతున్న వైన్‌షాప్ నిర్మాణంపై కాలనీవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు కాలనీ మధ్యలో ఉన్న ఖాళీ స్థలంలో బగ్గ వైన్స్ వారు ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణం చేపట్టి జోనింగ్ నిబంధనలను పూర్తిగా ఉల్లంఘిస్తున్నారని రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు ఈ నేపథ్యంలో జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డేకు వినతిపత్రం అందజేస్తూ జనసంచారం అధికంగా ఉండే మహిళలు పిల్లలు పెద్దలు ఎప్పటికప్పుడు తిరిగే ఈ ప్రాంతంలో వైన్‌షాప్ ఏర్పాటు చేయడం పూర్తిగా తప్పు అని పేర్కొన్నారు. నిర్మాణం జరుగుతున్న చోట పాఠశాలలు ఇళ్ల సముదాయాలు ఉండటంతో ప్రజల భద్రతకు నేరుగా ముప్పు ఏర్పడుతోందని చెప్పారు భవన నిర్మాణ ప్రమాణాలు భద్రతా నిబంధనలు జోనింగ్ నియమాలు ఏవీ పాటించకుండా పనులు కొనసాగుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు బగ్గ వైన్స్‌కు ఈ ప్రాంతంలో వైన్‌షాప్ ఏర్పాటుకు అనుమతులున్నాయా లేదో అధికారులు వెంటనే పరిశీలించాలని కోరారు అక్రమ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేసి ఇప్పటివరకు చేసిన నిర్మాణాన్ని పూర్తిగా తొలగించాలని స్పష్టం చేశారు అక్రమాలను అడ్డుకోవాల్సిన శాఖలే స్పందించకపోవడంతో కాలనీలో అసంతృప్తి పెరుగుతోంది.



## అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

లికుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి దూలపల్లిలోని రామాలయం ఆలయంలో బర్మా వెంకటేష్ మరియు అయ్యప్ప స్వాములు వారు ఏర్పాటు చేసుకున్న అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొనటం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చింతల దేవేందర్, తాజా మాజీ కౌన్సిలర్ డప్పు కిరణ్, దుండిగల్ మునిసిపల్ యూత్ అధ్యక్షులు మైసిగారి శ్రీకాంత్, నాయకులు యాదగిరి, మంత్రి రఘునాథ్, రాకేష్, బర్మా రాజు, నాగరాజు, మహేష్ యాదవ్, పవన్ యాదవ్, సుదర్శన్, శేఖర్ యాదవ్, చరణ్, మరియు స్థానిక నాయకులు, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.



# నిజాంపేట్ మున్సిపల్ కార్యాలయం లో పని కావాలా రాత్రి సమయం లో రండి......!!!!

అర్ధరాత్రి వరకు పని చేస్తున్న నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల అంతర్యం ఏంటో.....? నిజాంపేట కార్పొరేషన్ లో అర్ధరాత్రి అక్రమాలపై విచారణ జరపాలి.

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

ప్రభుత్వ సంస్థ లో పనిచేసే ఉద్యోగులు అంటే ఉదయం పది గంటల నుండి సాయంత్రం 5 గంటలు మహా అయితే 6 గంటలవరకు పనిచేస్తారు. కాని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి లోని నిజాంపేట్ మున్సిపల్ అధికారులు మాత్రం గత 5 రోజుల నుండి అర్ధరాత్రి 2 గంటల వరకు పని చేస్తున్నారు. అక్రమాలకు అలవాటు పడిన అధికారులు గుట్టు చప్పుడు కాకుండా రాత్రి సమయం లో దందా చక్కబేడుతున్నారు.నిజాంపేట్ కార్పొరేషన్ జిహెచ్ఎంసి నందు విలీనం చేస్తారని ప్రతిపాదన వచ్చిన గత 5 రోజుల నుండి నిజాంపేట్ కమిషనర్ మరియు రెవెన్యూ అధికారి మరియు ఇంజనీరింగ్ సెక్షన్ డిఈ మరియు అకౌంట్ సెక్షన్ అధికరులు కార్పొరేషన్ సంబంధించిన ప్రజాధనం దుర్వినియోగం చేయడమే కాకుండా, అవినీతి అక్రమాలకు పాల్పడుతన్నారు. నిబంధనలకు విరుద్ధంగా అర్ధరాత్రి రెండు గంటల వరకు మరియు ఆదివారం రోజు కూడా ఫైల్స్ మొత్తం క్లియర్ చేయడమే కాకుండా సివిల్ వర్క్స్ కు సంబంధించి ఎంబి బుక్కులు మరియు బిల్స్ పూర్తికాకుండా, నాణ్యత ప్రమాణాలు టెస్టు పూర్తి కాకుండా, కంప్యూటర్లో ఎంట్రీ చేయడమే కాకుండా, అకౌంటెంట్ పాత తేదీలతో చెక్కులు మరియు పేమెంట్లు చేయడం జరుగుతుంది. అంతేకాకుండా రెవెన్యూ సెక్షన్ నందు అక్రమ నిర్మాణానికి ప్రాపర్టీ అసెస్మెంట్ మరియు ఇంటి నెంబర్ కేటాయించడం ,పేరు నమోదు అక్రమ మార్గంలో చేస్తున్నారు. ఈ విధంగా కార్పొరేషన్ ఆదాయ వనరులకి నష్టం కలిగించడమే కాకుండా, అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు. గత ఐదు రోజులుగా కార్పొరేషన్ నందు కమిషనర్ మరియు రెవెన్యూ అధికారి/ ఇంజనీరింగ్ సెక్షన్ డిఇ /అకౌంటెంట్ వంటి డిపార్ట్మెంట్ చెందిన ఉద్యోగులందరూ అర్ధరాత్రి వరకు పని చేస్తూ, అన్ని పనులను జిహెచ్ఎంసిలో



విలీనం కాకుండానే చక్కబెడుతున్న వైఖరిపై నిన్న రాత్రి 7.30 సమయం లో 2/12/2025 ఆధారాలతో సహా కమిషనర్ /ఆర్వో/ ఇంజనీరింగ్/అకౌంట్ అధికారులను నిలదీయడం జరిగిందని స్థానిక బీజేపీ సభ్యులు ఆకుల సతీష్ టీమ్ ఆరోపిస్తున్నారు . నిన్న రాత్రి 8 గంటలకి కమిషనర్ ఫైల్స్ మీద సంతకం పెట్టడం కాకుండా రెవెన్యూ ఆఫీసర్ దగ్గర ప్రాపర్టీ అసెస్మెంట్లు /ఇంటి నెంబర్ల కేటాయింపు పనులు ఇంజనీరింగ్ సెక్షన్లో కాంట్రాక్టర్లే దగ్గరుండి ఎంబి బుక్ మరియు సివిల్ వర్క్ బిల్స్ ఎంట్రీ చేయడం కాకుండా అకౌంటెంట్ సివిల్ పేమెంట్స్ చెక్కులు మంజూరు చేయడం వంటి చర్యలు అవినీతి అక్రమాలకు నిదర్శనం. అంతేకాకుండా నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా రాత్రులు పనిచేస్తున్న అధికారులపై మరియు వారితో పని చేయిస్తున్న మున్సిపల్ కమిషనర్ పై పూర్తిస్థాయిలో సిసి ఫుటేజ్ ఆధారంగా గత ఐదు రోజులుగా రెవెన్యూ సెక్షన్/ ఇంజనీరింగ్ సెక్షన్/ అకౌంటెంట్ సెక్షన్ నందు జరిగిన వివిధ కార్యక్రమాలపై విచారణ జరిపి, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని మరియు కార్పొరేషన్ నందు అవినీతి అక్రమాలకు తావు లేకుండా నిధులను పరిరక్షించాలని మరియు కమిషనర్ చెక్పవర్ ని తక్షణమే రద్దు చేయాలని మరియు రికార్డ్ లన్ని కూడా స్వాధీనం చేసుకోవాలని మరియు అర్ధరాత్రి వరకు పనిచేస్తు అక్రమాలు పాల్పడుతున్న దానిపై విచారణ జరపాలని ఫిర్యాదులో ఆకుల సతీష్ టీం పేర్కొన్నారు.

# హిందూ దేవాలయాల పైన ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను వెనకకు తీసుకోవాలి

నిజాంపేట బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ డిమాండ్రాష్ట్రంలో హిందువుల మనోభావాలను దెబ్బతీసే ప్రయత్నంహిందూ సమాజానికి బేసిరత్తుగా క్షమాపణ చెప్పాలి

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

నిన్న రాష్ట్ర ముఖ్యమంత్రి హిందూ దేవుళ్ళ పైన చేసిన వ్యాఖ్యలకు నిరసనగా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ఈరోజు నిజాంపేట బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ దేవుళ్ళ పైన చేసిన వ్యాఖ్యలు మజ్లిస్ పార్టీ మద్దతు కోసం హిందూ దేవుళ్ళు కించ పరుస్తూ ఉంటే హిందూ సమాజం చూస్తూ ఊరుకోదని తెలంగాణ రాష్ట్రంలో రాయిని కూడా దేవుడిగా పూజిస్తూ, ఇంట్లో ఉన్న పసుపును గౌరమ్మగా గౌరవిస్తూ, పకృతి పూలను బతుకమ్మగా అడవిలో ఉన్న గద్దెలను సమ్మక్క సారక్కలుగా కొలిచే సంస్కృతి తెలుగు రాష్ట్ర ప్రజలదని అలాంటి ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వ అధిపతిగా ఉన్న వ్యక్తి ఇలాంటి మాటలు మాట్లాడడం సరికాదని తెలియజేశారు అదేవిధంగా నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో మహా మహా నాయకులు అన్ని పార్టీలలో ఉన్నప్పటికీ హిందూ గ్రేవియార్డును సాధించుకోలేకపోయారని కానీ మేము బాధ్యతలు తీసుకున్న తర్వాత నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోన్ 95% ఉన్న హిందువులకి న్యాయం జరగా లని మూడున్నర ఎకరాలను అడుగుతూనే మనకి కేటాయించిన రెండు ఎకరాల స్థలానికి స్థానిక రెవెన్యూ డిపార్ట్మెంట్ కు చెందిన ఆర్ఐ సర్వేయర్ హద్దులను చూపించినప్పటికీ కొంతమంది కాంగ్రెస్ నాయకులు హిందూ గ్రేవి యార్డ్ కు కేటాయించిన స్థలానికి అడ్డు పడుతున్నారని ఇతర మతస్తులకు కేటాయించిన స్థలానికి మాత్రం అడ్డు చెప్పకుండా కొంతమంది కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలియజేస్తున్నారని అలాంటి కాంగ్రెస్ నాయకుల



వలన ఇక్కడ ఉన్న కాంగ్రెస్ పెద్దలకి చెడ్డ పేరు వస్తుందని ఇప్పటికైనా వారి ప్రవర్తన మార్పు చేయవలసిన బాధ్యత ఇక్కడ ఉన్న కాంగ్రెస్ పెద్దల పైన ఉందని తెలియజేశారు అలాగే హిందూ దేవుళ్ళ పైన చేసిన వ్యాఖ్యలకు వెంటనే హిందూ సమాజానికి రాష్ట్ర ముఖ్యమంత్రి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు అలాగే ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దాస్ నాగరాజు , జిల్లా కౌన్సిల్ మెంబర్ రచ్చ చక్రధర్, బిల్డర్ సెల్ కన్వీనర్ పద్మ ప్రసాద్ మాట్లాడుతూ పరిపాలన గాలికి వదిలేసి మత విద్వేషాలు రెచ్చగొట్టేలా హిందువుల యొక్క మనోభావాలను కించపరిచేలా నిన్న చేసినటువంటి వ్యాఖ్యానాలను బిజెపి తీవ్రంగా ఖండిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మీడియా సెల్ కన్వీనర్ సుమన్ రావు, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎమ్మార్ రైస్ రాజు,జనరల్ సెక్రెటరీ శ్రీనివాస గుప్త ,సచిన్, సెక్రెటరీ పాండు, సురేష్, సతీష్ కృష్ణ, బాబు చౌదరి, ఓబిసి ప్రెసిడెంట్ వెంకటేష్ ముదిరాజ్,బీజేవైఎం అధ్యక్షులు ఎన్ ఆర్ కే ముదిరాజ్, వైస్ ప్రెసిడెంట్ సాయి కిరణ్ ఎక్స్ సర్వీస్మెన్ సెల్ కన్వీనర్ ఈశ్వరరావు సీనియర్ నాయకులు కాంతారావు ఇతర హిందూ సంఘాల నాయకులు హిందూ బంధువులు అందరూ పాల్గొన్నారు.

# "దారుణ స్థితిలో ఉన్న శ్మశానవాటిక

వెంటనే చర్యల కోసం ఆకుల సతీష్ జై శంకర్ గౌడ్ డిమాండ్"

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామం అయోధ్యనగర్ ప్రాంతంలో ఉన్న హిందూ శ్మశానవాటికలో కనీస మౌలిక సదుపాయాల లేమి గురించి ఆకుల సతీష్ టీం కుత్బుల్లాపూర్ డిప్యూటీ కమీషనర్ కార్యాలయాన్ని సందర్శించారు.డిప్యూటీ కమీషనర్ అధికారిక మీటింగ్‌లో ఉండటంతో, వినతి పత్రాన్ని ఇన్‌వర్డ్ సెక్షన్‌లో అధికారికంగా సమర్పి ంచారు. శ్మశానవాటికలో తాగునీరు లేదన బాత్రూంలు, షెల్టర్లు లేవని, ప్రాంగణం మొత్తం అడవిలా చెట్లు–పొదలతో నిండిపోయి ందని పిర్యాదు లో పేర్కొన్నారు. ఎమ్మెల్యే గతంలో 42 లక్షలు ఖర్చు చేశానని చెప్పినా పనుల ఆనవాళ్లు కనిపించక పోవడం లేదని ఆరోపించారు. కాంపౌండ్‌వాల్‌ను పాతదాని పైనే కట్టి, బిల్లులు క్లియర్ చేసినట్లు అనుమానాస్పద వ్యవహారం లాగా ఉందనిఆకుల సతీష్ సభ్యులు ఆరోపించారు. ఈసందర్భగా ఆకుల సతీష్ మాట్లాడుతూప్రజలకు అత్యవసరమైన శ్మశానవాటిక వంటి ప్రదేశాన్ని కూడా ఈ స్థాయిలో నిర్లక్ష్యం చేయడం చాలా బాధాకరం. హ్యాట్రిక్ ఎమ్మెల్యే అని చెప్పుకుంటూ, స్వగ్రామంలోనే శ్మశాన వాటికకు కనీస సదుపాయాలు కూడా అందించకపోవడం అంగీకారయోగ్యం కాదన్నారు. వెంటనే నీరు, బాత్రూం, లైటింగ్, శుభ్రత వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని అధికారులకు డిమా



ండ్ చేశాంఅని అన్నారు.నల్లా జై శంకర్ గౌడ్ మాట్లాడుతూ "ప్రజలు చివరి ప్రయాణం చేసే శ్మశానవాటిక నిర్మానుష్యంగా అడవిలా మారిపోయిందన్నారు. 42 లక్షలు ఖర్చు చేశామన్న మాటలు కేవలం పేపర్‌పైనే ఉన్నాయని శ్మశాన వాటిక చూస్తే స్పష్టమవుతోంది. ఈ సమస్యను ఇకపై వాయిదా వేయనివ్వం. శాశ్వత అభివృద్ధికి తక్షణ నిధులు మంజూరు చేయాలని, ప్రజల సూచనలతో కొత్త కమిటీ ఏర్పాటు చేయాలని డిప్యూటీ కమిషనర్‌కు వినతి సమర్పించాం అని అన్నారు.అధికారులు వినతి పత్రాన్ని స్వీకరించి సంబంధిత శాఖలకు ఫార్వర్డ్ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో పులి బలరాం,కంది శ్రీరాములు, దేవర రమేష్ ,చందుఅరుణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

ఎన్నికల సమయంలో చట్టాన్ని అతిక్రమించే వారెవరైనా ఎలాంటి ఉపశమనంలేదుఅనుమానాస్పద కదలికలు గమనించినప్పుడల్లా ప్రజలు పోలీసులకు వెంటనే తెలియజేయాలి వనపర్తి జిల్లా ఎస్పీ సునీత రెడ్డి

**నీలగిరి వార్త డిసెంబర్ 03 వనపర్తి జిల్లా ప్రతినిధి పెద్ది గారి రంజిత్ కుమార్**

వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలో గ్రామపంచాయతి ఎన్నికల నేపథ్యంలో పెబ్బేరు నుండి కొల్లాపూర్ వెళ్లే మార్గంలో చెక్‌పోస్ట్‌ను జిల్లా ఎస్పీ సునీత రెడ్డి ఐపీఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.వాహనాల తనిఖీలు,రిజిస్టర్ నమోదులు,సిబ్బంది అప్రమత్తత,నిఘా విధానాలను ఆమె దగ్గరుండి పరిశీలించి, ఎన్నికలను ప్రభావితం చేసే నగదు,మద్యం, బంగారం వంటి ఏచట్టవిరుద్ధ రవాణానికైనా జిల్లాలో స్థానం లేదని ఆమె స్పష్టం చేశారు.ఎస్పీ మాట్లాడుతూ...ఎన్నికల సమయంలో చట్టాన్ని అతిక్రమించే వారెవరైనా ఎలాంటి ఉపశమనం లేదు.వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అనుమానాస్పద కదలికలు గమనించినప్పుడల్లా ప్రజలు పోలీసులకు వెంటనే తెలియజేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు,పెబ్బేర్ ఎస్సైలు,యుగంధర్ రెడ్డి, దివ్యా,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## భారత తొలి రాష్ట్రపతి జయంతి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి : పైడిమెట్ల మండల పరిషత్ బేసిక్ ప్రాథమిక పాఠశాల నందు బుధవారం భారత మొదటి రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ జయంతి నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దున్నా దుర్గారావు తెలిపారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు రాజేంద్రప్రసాద్ చిత్రపటానికి నివాళులు అర్పించారు.ప్రధానోపాధ్యాయుడు దుర్గారావు రాజేంద్రప్రసాద్ గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సహోపాధ్యాయుడు ధర్మాన రాము, విద్యార్థులు ఉన్నారు.



# దేవరకొండ భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం వేడుకలు





**విద్యార్థులకు ఆటల పోటీలు**

**బహుమతులు అందజేత**

**ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ మాతృనాయక్**

దేవరకొండ నీలగిరి వార్త

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దేవరకొండ మండలంలోని భవిత కేంద్రములో బుధవారం ప్రపంచ వికలాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించి విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకొండ ఎంఈఓ మాతృనాయక్ హాజరై మాట్లాడుతూ దివ్యాంగులు పోటీ ప్రపంచాన్ని ఎదుర్కోవడం కోసం మానసికస్థైర్యంతో ఉన్నత శిఖరాల వైపు అడుగులు వేసి సమాజంలో ఏ రంగంలో తక్కువ కాదని నిరూపించాలని అన్నారు. ప్రభుత్వం దివ్యాంగుల కోసం భవిత కేంద్రాలను బలోపేతం చేస్తూ అన్ని అంగులతో నిర్మించి వారికి బాసటగా నిలుస్తుందని తెలిపారు. అనంతరం ఆటల పోటీలలో విజేతలైన వారికి దేవరకొండ ఎంఈఓ ఏ. మాతృనాయక్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర హై స్కూల్ ఇన్చార్జి హెచ్ఎం సయ్యద్ ఫిజియోథెరపీ డాక్టర్ జాంగిర్ , విద్యార్థుల తల్లిదండ్రులు భవిత సెంటర్ ఇన్చార్జి జే. పాండు నాయక్ , స్పెషల్ టీచర్స్ అబేధా , స్వాతి, ఆయా, లక్ష్మమ్మ ,పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా భవిత సెంటర్ ఇన్చార్జి జే .పాండు నాయక్ మాట్లాడుతూ దివ్యాంగ వికలాంగ విద్యార్థులు భవిత పాఠశాలలో విద్యను అభ్యసించే విధంగా తల్లిదండ్రులు కృషి చేయాలని తెలిపారు. వారికి భోజనం తో పాటు అన్ని రకాల వసతులను భవితా సెంటర్లో ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ 99088 93745

# ప్రాడ్ కా ఫుల్ స్టాప్" కార్యక్రమం ద్వారా సైబర్ నేరాల పట్ల అవగాహన

**సైబర్ నేరాల నివారణపై పోలీస్ శాఖ కృషి వేములపల్లి ఎస్సై డి వెంకటేశ్వర్లు**

మిర్యాలగూడ/ డిసెంబర్ 3 /

నీలగిరి వార్త ప్రతినిధి

వేములపల్లి మండల వ్యాప్తంగా ప్రజల్లో సైబర్ నేరాలపై అవగాహన పెంచేందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో, "ప్రాడ్ కా ఫుల్ స్టాప్" పేరుతో 42 రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించుచున్నట్లు వేములపల్లి ఎస్సై డి వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం వేములపల్లి మండల పరిధిలోని ఆమనగల్లు గ్రామంలో సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం డిసెంబర్ 2 నుండి జనవరి 12 వరకు ప్రతివారం ఒక్క ప్రత్యేక థీమ్‌తో అవగాహన కార్యక్రమాల రూపంలో చేపట్టబడుతుందని పేర్కొన్నారు. "ప్రాడ్ కా ఫుల్ స్టాప్" పోస్టర్‌ను విడుదల చేశారు. దేశవ్యాప్తంగా ప్రతీ రోజూ సుమారు రూ.2 వేల కోట్లు సైబర్ మోసాల ద్వారా నష్టం జరుగుతోందని అన్నారు. దీనిని నివారించగల మార్గం ప్రజల్లో అవగాహన పెంపుదలేనని చెప్పారు. చదువుకున్న యువత సైబర్ నేరాలపై అవగాహన పెంచుకుంటే తమ కుటుంబ సభ్యులకు, పరిసరాల్లోని ప్రజలకు కూడా తెలియజేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అలాగే సైబర్ నేరగాళ్లు లోన్ అప్స్, ఆన్లైన్ లింక్స్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, ఫ్రాడ్ కాల్స్, ఓటీపీ స్కామ్స్, డిజిటల్ అరెస్ట్, వాట్సాప్/ట్విట్టర్ లింక్స్, ఆన్లైన్ స్క్రాచ్ కార్డ్స్ ఏపీకే ఫైల్స్ వంటి పద్ధతులతో మోసాలను చేస్తున్నారు కాబట్టి ఏ అనుమానాస్పద లింకులు, ఫైళ్ళు క్లిక్ చేయవద్దని సూచించారు. ఎవరైనా సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని, ఎన్ ఆర్ సి పి పోర్టల్ లో ఫిర్యాదు చేస్తే పోలీస్ స్టేషన్ తక్షణ చర్య తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు పంచాయతీ కార్యదర్శి జానీ, కానిస్టేబుల్ కిషన్,రామ నరసయ్య,తదితరులు పాల్గొన్నారు.




# 60 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**చెక్కును అందజేసిన పదో వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాచిమంచి చంద్రశేఖర్.**

నీలగిరి వార్త హుజూర్ నగర్

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని పదవ వార్డులో చికాకోల్ల శ్రీనివాసచారి కుమార్తెకు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి 60 వేల రూపాయలు మంజూరైనాయి. చికాకోల్ల శ్రీనివాసాచారి కుమార్తె సాత్విక కు ఆరోగ్యం సరిగా లేనందువల్ల కార్పొరేట్ వైద్యశాలలో లక్షల రూపాయలు ఖర్చుపెట్టి వైద్యం చేయించగా కడు పేద కుటుంబమైన శ్రీనివాసచారి కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ కొరకు దరఖాస్తు చేసుకొనగా 60,000 వేల రూపాయలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నుండి మంజూరైనాయి. ఇట్టి చెక్ ను 10వ, వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బాచిమంచి చంద్రశేఖర్ బుధవారం 10వ,వార్డు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారుడు చికాకోల్ల శ్రీనివాసచారి మాట్లాడుతూ 10వ,వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బాచిమంచి చంద్రశేఖర్,వార్డు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సీఎం రిలీఫ్ ఫండ్ కింద దరఖాస్తు చేయించి తమకు సహాయ సహకారాలు అందించారని,వారి కృషి ఫలితంగా,రాష్ట్ర మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సహాయ సహకారాలతో సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు అయిందని,మా కుటుంబానికి చేదోడు వాదోడుగా మావెంట ఉండి సహకరించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తాటి శేఖర్ రెడ్డి,కంచర్ల అరవింద్ రెడ్డి,10వ,వార్డు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ దేవరం సురేష్ రెడ్డి, పులిచింతల సత్యనారాయణ రెడ్డి, పులిచింతల సురేష్ రెడ్డి, దేవరం శ్రీకాంత్ రెడ్డి,తాటి త్రినేష్ రెడ్డి, బాచిమంచి వెంకటేశ్వర్లు (కొండయ్య) కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# చిలుకూరు మండల ఎస్సై , సురేష్ రెడ్డి కోదాడ రూరల్ సీ.ఐ. ప్రతాప్ లింగం ను సస్పెండ్ చేయాలి

**బోడ సునీల్ మాదిగ**

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త:

డిసెంబర్ 3

మునగాల:మండలకేంద్రంలో గ్రంధాలయంలో ఏర్పాటుచేసిన ఎమ్మార్పీఎస్ ఎం. ఎస్.పి. మండలసమావేశం.. ఎమ్మార్పీఎస్ మునగాల మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ అధ్యక్షతన జరిగింది...ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్రఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్రనాయకులు యర్ర వీరాస్వామి మాదిగ,లు పాల్గొని మాట్లా డుతూ. ..కోదాడ పట్టణానికి చెందిన మాదిగ యువకుడు కర్ల రాజేష్ ను చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి మరియు కోదాడ రూరల్ సిఐ ప్రతాప లింగం గారు ఏ ఫిర్యాదు లేకుండా అకారణంగా అదుపులో తీసుకొని చట్ట విరుద్ధంగా ఐదు రోజులపాటు పోలీస్ స్టేషన్లో చిత్రహింసలు గురిచేసి అతని చావుకు కారణమయ్యారు. కనుక చిలుకూరు ఎస్సై మరియు కోదాడ రూరల్ సిఐ గార్ల మీద హత్య కేసు మరియు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వారిని విధుల నుండి తక్షణమే సస్పెండ్ చేయాలని మేము ప్రభుత్వాన్ని కోరుతున్నాము అలాగే ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి కుటుంబానికి న్యాయం చేయాలి...నిందింతులను అరెస్టు చేయకుండా కాపాడే ప్రయత్నం చేస్తే పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు చేస్తాం నిందింతులకు శిక్షపడే వరకు మరియు కర్ల రాజేష్ కుంటుంబానికి న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదు అని అన్నారు. ఈకార్యక్రమం మునగాల మండల ఎంఎస్పి జిల్లాప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ ఎం.ఎస్.పి.మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ నాయకులు సీనియర్ నాయకులు లంజపల్లి శ్రీను మాదిగ,లంజపల్లి వెంకటేశ్వర్లు, గుడిపాటి కనకయ్య, మోలుగూరి వెంకటేశ్వర్లు, జిల్లెపల్లి కృష్ణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ట్స్ కళాశాలలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం!

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆర్ట్స్ కళాశాల దివ్యాంగుల సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎస్ఎం రహమాన్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, "దివ్యాంగులు సమాజంలో ఒక ముఖ్యమైన భాగంగా ఉన్నారు. వారు తమ సామర్థ్యాలను, ప్రతిభను ప్రదర్శించడానికి అన్ని అవకా శాలను పొందాల్సిన అవసరం ఉందని మనందరం గుర్తించాలి. విద్య, ఉద్యోగ రంగాలలో దివ్యాంగుల సాధనలకు వారి హక్కులను సమర్థవంతంగా ఉపయోగించుకోవడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు. అలాగే, ఐ క్యూ ఎ సి సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ అంజన్ రావు, డాక్టర్ వీరస్వామి, డాక్టర్ శేషు, డాక్టర్ కళ్యాణి, డాక్టర్ వి నవీన్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులకు సమాజంలో ఉన్న అన్ని అవకాశాలను అందించడానికి, వారి హక్కులను సమర్థవంతంగా ఉపయోగించుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వాలని, విద్య, ఉద్యోగ రంగాలలో దివ్యాంగులు తమ హక్కులను సాధించుకోవాలని సూచించారు.




# కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు

నీలగిరి వార్త, సూర్యాపేట:-

గ్రామ పంచాయతి ఎన్నికల సమయంలో సూర్యాపేట నియోజకవర్గం లోని పలు గ్రామాలలో వివిధ పార్టి లకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నారు. ఆత్మకూర్ (ఎస్) మండలంలోని కందగట్ల గ్రామానికి చెందిన 50 మంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. కందగట్ల గ్రామ కాంగ్రెస్ అభ్యర్థి శిగ శ్రీను ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. గుంజలూరు గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొప్పు వీరస్వామి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వనికి రాజీనామా చేసి సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వేణారెడ్డి మాట్లాడుతూ చివ్వేంల మండలంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని,ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తున్నామని ధీమా వ్యక్తం చేసారు. గ్రామాల అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ధరావత్ వీరన్న నాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు దొనకొండ శ్రీనచేరుతున్నారకాంగ్రెస్ నాయకులు దొనకొండ మహేష్, వీరబోయిన అశోక్ తదితరులు పాల్గొన్నారు.





# సికింద్రాబాద్ సీనియర్ డివిజనల్ మేనేజర్, మార్కెటింగ్ మరియు సేల్స్ మేనేజర్లకు సన్మానం

**స్వీట్లు పంచిన సికింద్రాబాద్ డివిజన్ బ్లియాస్ (బి ఎం ఎస్ )నాయకులు**

దేవరకొండ నీలగిరి వార్త

సికింద్రాబాద్ డివిజన్ బ్లియాస్ (బి ఎం ఎస్) అధ్యక్షుడిగా ఇటీవల ఏకగ్రీవంగా నియమించబడిన దేవరకొండ నియోజకవర్గం లోని వెంకటంపేట గ్రామానికి చెందిన ఎల్ఐసి ఏజెంట్ కాయితి బుచ్చిరెడ్డి మరియు ఇతర బ్లియాస్ నాయకులు బుధవారం సికింద్రాబాద్ సీనియర్ డివిజనల్ మేనేజర్ జి మధుసూదన్ ని మార్కెటింగ్ మేనేజర్ త్రిపాఠి ని మరియు సేల్స్ మేనేజర్స్ బిఎల్ఎన్ రావు, నరసింహ రాజు తో పాటు వివిధ హోదాలో ఉన్న సికింద్రాబాద్ డివిజన్లోని మేనేజర్లను కలిసి వారికి శాలువాతో ఘనంగా సన్మానించి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా వారు సైతం బ్లియాస్ నాయకులను అభినందిస్తూ మునుముందు మరింత అభివృద్ధి సాధించి అటు ఏజెంట్లకు ఇటు సంస్థను ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా కాయతి బుచ్చిరెడ్డి మాట్లాడుతూ తను తన పూర్తి సమయాన్ని ఏజెంట్ల అభివృద్ధి కోసం సంస్థ కృషి కోసం కష్టపడి బ్లియాస్ (బి ఎం ఎస్) ను ముందుకు తీసుకెళ్లడంతో పాటు ఏజెంట్లకు అందుబాటులో ఉంటూ వాళ్ళ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఫణీంద్ర కుమార్, జోనల్ నాయకులు ఏర్పుల శ్రీనివాస్ లతో పాటు సికింద్రాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కదిరి లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షులు బత్తుల ప్రభాకర్, కార్యదర్శులు శివకుమార్, శ్రీనివాస్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు వెంకట్ రెడ్డి మరియు అంజయ్య గార్లు పాల్గొన్నారు. సంఘాల ఎల్ఐసి ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.




# సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠినచర్యలు తప్పవు

**ఎస్సై బి ప్రవీణ్ కుమార్**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త:

డిసెంబర్ 3


మునగాల: స్థానిక ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్ వెచ్చరించారు, వాట్సప్, ఫేస్బుక్, వంటి వేదికలలో ఒక వర్గాన్ని మరొక వర్గంపై రెచ్చగొట్టే విధంగా ఉద్దేశపూర్వకంగా వ్యాఖ్యలు, పోస్టు వీడియోలు, పెడితే వాటిని పోస్ట్ చేసిన వ్యక్తులతోపాటు గ్రూప్ అడ్మిన్ లపై కూడా చట్టరీత్య చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.



# ఒకరు అధికారదాహంతో, మరొకరు అధికారమదంతో మాట్లాడుతున్నారు!

దువ్వ నవీన్, ఆప్ మునుగోడు నియోజకవర్గం ఇంచార్జి

**నల్గొండ/డిసెంబర్ 3/నీలగిరి వార్త**



ప్రస్తుతం తెలంగాణలో అధికార పక్షం అధికారమదంతో మాట్లాడితే, ప్రతిపక్షం అధికారదాహంతో మాట్లాడుతుందని ఆప్ మునుగోడు నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ దువ్వ నవీన్ పత్రికా సమావేశంలో తెలియజేశారు. కాబట్టి ప్రజాస్వామ్యంలో ఓటు ఒక్కటే సామాజిక భాద్యతను తెలియజేసే వజ్రాయుధం అని అయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అయన మాట్లాడుతూ ప్రజలందరూ రాజకీయ నాయకులు ఇచ్చే ఎలాంటి ప్రలోభాలకి గురి అయినా కానీ,చివరికి ఓటరు న్యాయం వైపు, అదేవిధంగా ధర్మం వైపు నిలబడాలని కోరారు.

# తెలంగాణ అమరుడు శ్రీకాంతాచారి ఆశయ సాధన కోసం యువత పనిచేయాలి

కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి ఘనంగా నివాళులర్పించిన బి.సి.విద్యార్థి సంఘం జాతీయ ప్రధానకార్యదర్శి పచ్చిపాల రామకృష్ణయాదవ్.....

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 03**

మునగాల: కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన బీసీ విద్యార్థి సంఘం జాతీయప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణయాదవ్ బుధవారం నాడు తెలంగాణ అమరవీరుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ, శ్రీకాంతాచారి బలిదానంతోనే తెలంగాణలోని సకలజనులు సమ్మె కట్టి తెలంగాణ సాధించుకున్నారని శ్రీకాంతాచారి ఆశయసాధనకోసం నేటి తెలంగాణ రాష్ట్రం పాటుపడాలని శ్రీకాంతాచారి విగ్రహాన్ని ట్యాంక్ బండుపై నిర్మించాలని ప్రభుత్వానికి పచ్చిపాల రామకృష్ణ యాదవ్, విజ్ఞప్తి చేశారు శ్రీకాంతాచారి తెలంగాణ యువతకు ఉద్యోగాలు విద్యార్థులకు న్యాయం జరగాలని ఆత్మ బలిదానం చేసుకున్నాడని ఆయన అన్నారు శ్రీకాంతాచారి కుటుంబానికి ప్రభుత్వం ఉన్నతమైన పదవి ఇవ్వాలని శ్రీకాంతాచారి వర్ధంతిని ప్రభుత్వమే నిర్వహించి స్పెషల్ హాలిడే గా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, శ్రీకాంత్ చారి ఆశయ సాధనకోసం నేటి యువత పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు,ఈకార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు నాగుల పరశు రాములు, మండల ఎస్సీ సెల్ నాయకులు ఎల్ శీను, మైనార్టీ నాయకులు వహీద్, ఏలే శ్రీనివాస్, రెబ్బ హనుమంతరావు, రుద్ర రామారావు,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



# గెలిస్తే గ్రామాభివృద్ధికి పాటుపడతా సిపిఐ(ఎం) పార్టీ అభ్యర్థి కామ్రేడ్ మండవ వెంకటాద్రి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 3**

మునగాల: తనను గెలిపిస్తే గ్రామ అభివృద్ధి కోసం పాటుపడతానని కలకోవ గ్రామపంచాయతీ సిపిఎం పార్టీ అభ్యర్థి మండవ వెంకటాద్రి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ, నన్ను గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని తెలిపారు. గ్రామంలో సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు, అంతేకాకుండా బూటకపు మాటలతో ఓట్ల కోసం వచ్చేవారిని నమ్మొద్దని ఓటర్ మహాశయులకు ఈ సందర్భంగా మండవ వెంకటాద్రి విజ్ఞప్తి చేశారు.

# ఫోన్ పే ద్వారా పొరపాటున వచ్చిన 25 వేల ను తిరిగి పంపిన యువకుడు

మోహిన్ పాషా నిజాయితీని అభినందించిన సీఐ వెంకట్ రెడ్డి

**దేవరకొండ నీలగిరి వార్త**

డిజిటల్ యుగంలో ప్రతి అవసర కొనుగోలులన్నింటికి ఫోన్ పే గూగుల్ పే తో చెల్లింపులు చేస్తున్నటువంటి తరుణ ంలో ఓ వ్యక్తి మరో వ్యక్తికి పొరపాటున 25 వేల రూపాయలను ఫోన్ పే ద్వారా చెల్లించాడు. వివరాల్లోకెళ్తే దేవరకొండ పట్టణానికి చెందిన డాక్టర్ వేణుధర్ రెడ్డి శిష్యుడు యువజన కాంగ్రెస్ నాయకుడు మొయిన్ పాషా కు మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి గ్రామానికి చెందిన మొహమ్మద్ పర్వేజ్ అహ్మద్ నుండి ఫోన్ పే ద్వారా ఈనెల 1న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ అకౌంట్ లో25,000 జమ అయినవి.ఆ సమాచారాన్ని తెలుసుకున్న మోహిన్ పాషా తనకు ఎవరు పంపారు? ఎక్కడి నుండి వచ్చాయి? ఎందుకు పంపారు? అని వివరాలను సేకరించారు. తనకొచ్చిన ఆ నగదును ఫోన్ నెంబర్ సేకరించాడు అది మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి చెందిన మొహమ్మద్ పర్వేజ్ అహ్మద్ అని తెలిసి ఫోన్ నెంబర్ ద్వారా సమాచారాన్ని అందించాడు . మొహమ్మద్ పర్వేజ్ అహ్మద్ తాను నెంబర్ పొరపాటులో పంపించానని పేర్కొన్నాడు. బుధవారం మోహిన్ పాషా దేవరకొండ సిఐ వెంకట్ రెడ్డి సమక్షంలో ఆ నగదును తిరిగి ఫోన్ పే ద్వారా తిరిగి చెల్లించారు.

**25,000 చెల్లించిన మోహిన్ పాషా కు కృతజ్ఞతలు తెలియజేసిన మొహమ్మద్ పర్వేజ్ అహ్మద్. అభినందించిన దేవరకొండ సీఐ వెంకట్ రెడ్డి**




ఈ సందర్భంగా దేవరకొండ సిఐ వెంకట్ రెడ్డి మోహిన్ పాషా నిజాయితీని అభినందిస్తూ నేటి రోజులలో ఇలాంటి సందర్భాలను తాను ఎప్పుడూ చూడలేదని ఒక సామాజిక స్పృహ కలిగినటువంటి మానవతావాది అయిన మోహిన్ పాషా ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు తెలిపారు.

# ఘనంగా చౌటుప్పల్ మండల కేంద్రం నందు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

**నల్గొండ/ డిసెంబర్ 3/ నీలగిరి వార్తా ప్రతినిధి**

చౌటుప్పల్ మండల కేంద్రంలో ప్రపంచ దివ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని స్థానిక భవిత కేంద్రం చౌటుప్పల్ నందు దివ్యాంగ విద్యార్థినీ విద్యార్థులకు నిన్నటి రోజున ఆటల పోటీలు నిర్వహించారు.అదే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి ఆటల పోటీల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి బహుమతులు,చాక్లెట్,అరటిపండు అందించడం, అంతే కాకుండా మధ్యాహ్నం భోజనము ఏర్పాటు చేసి మరియు తల్లిదండ్రులకు రవాణా బత్యం కూడా సమకూర్చడం జరిగినది .ఈ సందర్భంగా ఎంఈఓ గురువా రావు మాట్లాడుతూ ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు విద్యాపరమైన ,అదేవిధంగా ఫిజియోథెరపీ , ఉపకరణాలు, భవిత కేంద్రం నుండి అందించేటటువంటి సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు సూచించడం జరిగినది ఈ కార్యక్రమంలో స్థానిక యుపిఎస్ బంగారుగడ్డ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.మారయ్య , జి రమేష్ ఫిజియోథెరపిస్ట్, బి.రాజేంద్రప్రసాద్ ఎస్ ఏ ప్రత్యేక ఉపాధ్యాయులు, ఐర్పీబీ. రామచంద్రు , యాదమ్మ టీచర్ సీజీవి చంద్రహంస, డాక్టర్ దువ్వ నవీన్,తల్లిదండ్రులు పాల్గొనడం జరిగినది.



# మహిళపై దాడి తీవ్ర గాయాలు

గుర్తుతెలియని మహిళ రోకలి బండతో దాడి భయాందోళనలో కాలనీవాసులు గతం ఎన్నడూ లేని విధంగా ఇంట్లోకి వచ్చి డబ్బుల ఇస్తానని హత్యాయత్నం ఇంటి యజమానురాలు కోడలు పేరు చెప్పి ఇంట్లోకి జొరబడి ఏకంగా దాడి దొంగతనాలకేనా ? ఇంతకు తెగిస్తున్న ఆ మహిళ ఎవరు? అప్రమత్తంగా ఉండాలంటూ ఉన్న పోలీసులు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని గాంధీనగర్ కు చెందిన కొండోజు భాగ్యమ్మ తన కొడుకు కోడలు తో నివసిస్తుంది. బుధవారం నాడు ఉదయం 11 గంటల సమయంలో ఇంట్లో ఉండగా గుర్తుతెలియని మహిళ బుర్కా ధరించి మొదటి అంతస్తులోనీ భాగ్యమ్మను రోకలిబండతో బాది పరారైన సంఘటన చోటుచేసుకుంది. బాధితురాలు భాగ్యమ్మ కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఒంటరిగా భాగ్యమ్మ ఇంట్లో ఉండగా గుర్తుతెలియని మహిళ బుర్కా ధరించి మొదటి అంతస్తు కు వచ్చిన మహిళ తన పేరు ఫాతిమా అని మీ కోడలు సంధ్య కు జాకెట్ల డబ్బులు 500 రూపాయలు ఇవ్వాలని ఆ డబ్బులను ఇవ్వడానికి తాను వచ్చినట్లు భాగ్యమ్మకు చెప్పడంతో గుర్తు తెలియని మహిళ (బుర్కా) 200 వందల రూపాయలు ఇవ్వగా మిగతా 300 రూపాయలకు కాగితం పై రాసి ఇస్తానని దానికి గాను పేపర్ పెన్ను అడగడంతో బాధితురాలు భాగ్యమ్మ తలుపు తీసి ఇంట్లోకి రండి అంటూ ఆమె పేపర్ పెన్ను కోసం వెళ్లడంతో ఒక్కసారిగా

**భాగ్యమ్మ వెనుక నుండి**

రోకలితో గట్టిగా తలపై రెండుసార్లు బాదినట్లు తెలిపారు. తీవ్ర రక్తస్రావంతో భాగ్యమ్మ గట్టిగా కేకలు వెయ్యడంతో కేకలు విని మెట్లు దిగి వెళ్లిపోయిందని తెలిపారు. కేకలు విన్న చుట్టుపక్కల వాళ్ళు హుటాహుటిన వారి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో భాగ్యమ్మను ఆసుపత్రికి తరలించారు.బాధితురాలు కుమారుడు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు దేవరకొండ సీఐ వెంకట్ రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# ఐదు సంవత్సరాల కాలంలోచరిత్ర సృష్టించే అభివృద్ధి చేశాం-మరొకసారి నిండు మనసుతో ఆశీర్వదించండి

కలకోవ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కొంపెల్లి వీరబాబు గౌడ్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 3**

మునగాల:మండలపరిధిలోను కలకోవ గ్రామానికి చెందిన, సర్పంచ్ అభ్యర్థి కొంపెల్లి వీరబాబు గౌడ్, 5 దశాబ్దాలుగా గ్రామంలో జరిగిన అభివృద్ధి గడిచిన ఐదేళ్లలో చేసి చూపించామని కొంపెల్లివీరబాబు గౌడ్, అన్నారు మునగాల మండలం కలకోవా గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కొంపెల్లి వీరబాబు గౌడ్ తన ప్రచారాన్ని విస్తృతం చేశారు, పురాతన దేవాలయాలు, ఆధునీకరణ, పంచాయతీ రహదారులు అభివృద్ధి, ఇలా ఒకటి కాదు ఎన్నో పనులు చేసి జిల్లా లోనే ఉత్తమ గ్రామ పంచాయితీ సర్పంచిగా అవార్డు అందించి మన గ్రామ గౌరవానికి మరింత వన్నె తీసుకొచ్చిన ఘనత మాది, మరో ఐదేండ్లు పంచాయతీ అభివృద్ధి కోసం నిష్పక్షపాతంగా పనిచేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని మళ్ళీ గ్రామస్తులు ఒక తాటిపైకి వచ్చి మీలో ఒకడిగా జనం మెచ్చిన లీడర్ స్థానం సంపాదించుకున్న కొంపెల్లి వీరబాబు గౌడ్,ను, మరొకసారి భారీ మెజారిటీతో గెలిపించి కలకోవ పవర్,ను పత్యర్థులకు చూపించాల్సిన సమయం వచ్చిందని వారు పిలుపునిచ్చారు.



# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

- అర్హులైన జర్నలిస్టు లందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి..
- రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ ఆస్పత్రుల్లో హెల్త్ కార్డులు అమలయ్యే చర్యలు తీసుకోవాలి..టియుడబ్ల్యు ఐజెయు యూనియన్ జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి, డాక్టర్ కృష్ణ బంటు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం ఇల్లు స్థలాలు మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ బంటు కృష్ణ కోరారు. బుధవారం హుజూర్నగర్ పట్టణంలో, సూర్యాపేట జిల్లా కేంద్రంలో పట్టణంలో టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాస రావు ఆధ్వర్యంలో తరలి వెళ్లిన సందర్భంగా చలో హైదరాబాద్ కార్యక్రమం లో మాట్లాడారు. అనంతరం హైదరాబాదులోని తెలంగాణ సమాచార శాఖ భవన ఎదుట ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన మహాధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్య దర్శి డాక్టర్ కృష్ణ బంటు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ చరిత్రలో రాష్ట్ర ఏర్పాటులో తెలంగాణలోని జర్నలిస్టు లందరూ ఎంతో కీలకపాత్ర పోషించాలని గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో జర్నలిస్టులకు అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు వచ్చాక జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందని ఆశించామని అన్నారు. కానీ గత రెండేళ్లుగా జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇండ్ల స్థలాల విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం బాధాకర మన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరిలో జర్నలిస్టులకు ప్రత్యేక కేటాయింపులు చేయాలని సూచించిన నేటి వరకు అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. ప్రైవే టు కార్పోరేట్ హాస్పిటల్లో హెల్త్ కార్డులు అమలు కావడం లేదన్నారు. అధికంగా వెనుకబడిన జర్నలిస్టుల కుటుంబాలకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాల న్నారు.. రాష్ట్ర కార్మిక శాఖ ద్వారా కుటుం బాలను అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణలోని 33 జిల్లాలలో అన్ని మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులం దరికీ ఇళ్లస్థలాలు కేటాయించి ఇందిర ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశా రు. ముఖ్యంగా హెల్త్ కార్డులు సక్రమంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొత్త అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు. రాష్ట్రంలోని ప్రైవేట్ స్కూళ్లలో జర్నలిస్టుల కుటుంబాలకు 50% రాయితీ కల్పిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు పిల్లలమర్రి శ్రీనివాసరావు, కొండ్లె కృష్ణయ్య, నవిలే భద్రయ్య, బసవోజు శ్రీనివాస చారి, దేవరం రామిరెడ్డి, ఆర్.పి గౌడు, శేషం రాజు, జానీ పాషా, రామ కృష్ణ, నాగుల్ మీరా, అంజయ్య, వెంకట రెడ్డి, ఇందిరాల రామకృష్ణ, పాల్గొన్నారు.



# పర్మినెంట్ రూమును తొలగించాలని రెండవ రోజుకు చేరిన మహిళలు నిరసన

**దేవరకొండ నీలగిరి వార్త**




దేవరకొండ పట్టణంలోని మున్సిపాలిటీ పరిధి డిండి రోడ్లో ఇటీవల శ్రీహన్సీ వైన్స్ ఏర్పాటు చేశారు. దీని వెంట పర్మెంటు రూము ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తుండగా శ్రీ సాయి కాలనీ మహిళలు బుధవారం కూడా అడ్డుకున్నారు. నిర్మాణానికి మున్సిపాలిటీ ఎలాంటి పర్మిషన్ లేకున్నప్పటికీ పర్మనెంట్ రూమును ఎలా ఏర్పాటు చేస్తారని మహిళలు ప్రశ్నించారు. ఈ చుట్టూ ప్రాంతాల్లో విద్యార్థులు కళాశాలలకు వెళ్తారని తాము బయటికి వెళ్లాలంటే భయాందోళనకు గురవుతారని మహిళలు అన్నారు. తక్షణమే అధికారులు పర్మిట్ రూమును ఏర్పాటు చేయకుండా చర్యలు చేపట్టాలని వారు తెలిపారు.

# వ్యవసాయ మార్కెట్ హమాలీలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి

## రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వరుడు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బుధవారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ హమాలీల నిరసన యూనియన్ అధ్యక్షులు హఫీజ్ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్య క్షులు గుంపెల్లి మునీశ్వర్ పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ హమాలి దడువాయ్ స్వీపర్ చాట ఎడ్లబండ్ల కార్మికులు మార్కెట్ యార్డ్ లో దాదాపు6000 మంది హమా లీలు పనిచేస్తున్నారు. అర్హులైన హమాలిలీలందరికీ లైసెన్స్ లు ఇవ్వలని గత కొన్ని సంవత్సరాలుగా పని చేసి వయసు పైబడి పనిచేయలేని పరిస్థితిలో పని మీద నుండి వెళ్లిపోవడం జరిగింది తర్వాత వచ్చిన కొత్తగా హమాలీ కార్మికులు లైసెన్సులు గుర్తింపు కార్డు, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని వ్యవసా మార్కెట్ హమాలి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ ప్రభుత్వాన్ని కోరారు అదేవిధంగా మార్కెట్ యార్డ్ లో పనిచేసే సమయంలో మంచినీటి సౌకర్యం మరుగు దొడ్లు యూనిఫామ్ గుమస్తా దాడు వాయి విశ్రాంతి గది ఉన్నట్టుగా మార్కెట్ హమాలి కార్మికులకు విశ్రాంతి గది సౌకర్యం కల్పించాలని, సైకిల్ పెట్టు కోవడానికి సైకిల్ స్టాండ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు మార్కెట్లో పనిచేసేటప్పుడు పని మీద నుంచి వెళ్ళిపోయినప్పుడు యాక్సిడెంట్ జరిగి వారి యొక్క కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉన్నది కాబట్టి గత ప్రభుత్వం ఒక లక్ష రూపాయల నుండి రెండు మూడు లక్షల పెంచింది కానీ జీవో ఇవ్వకుండా




అలసత్వం చేయడం వల్ల నష్టం జరిగింది కాబట్టి ఇకముందు అటువంటి పరిస్థితి రాకుండా మార్కెట్ యార్డ్ కు వచ్చే సమయంలో ఇంటికి వెళ్లే సమయంలో గానీ ప్రమాదం జరిగితే పది లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హమాలి దాడువాయి చాట స్వీపర్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కృష్ణ, పిట్టల వెంకన్న , గంధం భాస్కర్, గోర్రె శేఖర్, గాజర్ల శ్రీనువాస్ గొల్ల కుమార్, రాంబాబు, రాజు , కంప జనర్ధన్, కంప రాజు, %+%. కమలకర్, మనోహర్, దాసు, సది ,సెంసు, తదితరులు పాల్గొన్నారు.

# తడి పొడి చెత్త ను వేరుగా అందించడం ప్రజల బాధ్యత

## నగర మేయర్ గుండు సుధారాణి. కమిషనర్ తో కలిసి 38,42 డివిజన్ లలో చెత్త ను వేరుగా అందించడం పై అవగాహనన కల్పన.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తడి పొడి చెత్త ను వేరుగా అందించడం ప్రజల బాధ్యత అని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అభిప్రాయ పడ్డారు.తడి పొడి చెత్త ను వేరుగా స్వచ్ఛ ఆటో కు అందించే ప్రక్రియ లో భాగం గా "చేయి చేయి కలుపుదాం - తడి పొడి చెత్త ను వేరు చేద్దాం స్వచ్ఛ వరంగల్ ను నిర్మిద్దాం" లక్ష్యం తో బుధవారం వరంగల్ పరిధి 42 వ డివిజన్ రంగశాయి పేట ,38 వ డివిజన్ ఖిలా వరంగల్ ప్రాంతాల్లోని పలు కాలనీల్లో క్షేత్ర స్థాయిలో అవగాహన కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి మేయర్ పాల్గొని స్థానికు లకు అవగాహన కలిగించారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ నగరం లోని అన్ని డివిజన్ లలో ప్రతి గృహం నుండి తడి పొడి చెత్తను వేరు చేసి అందించాలని, కమిషనర్ తాను నేరు గా ప్రజల వద్దకు వెళ్లి అవగాహన కలిగించడం జరిగిందని, ఇందుకోసం నగర వ్యాప్తంగా 66 డివిజన్ లలో ప్రతి డివిజన్ కు ముగ్గురు వాలంటీర్స్ చొప్పున ప్రతి స్వచ్ఛ ఆటోకు ఒకరిని నియమించి తడి పొడి చెత్త ను వేరు చేసి అందించేలా సూచించడం జరుగుతోందని తెలిపారు. తడి పొడి చెత్త ను కలిపి అందజేయడం వల్ల పర్యావరణానికి ప్రజలకు అనేక అనర్థాలు కలుగుతాయని గృహిణులకు తెలియజేశామని, చెత్త ను వేరు చేసి అందించడానికి తడి ,పొడి చెత్త కు వేరు వేరు గా డబ్బాలు



ఏర్పాటు చేసుకొని వేరుగా అందించాలని అన్నారు. వాలంటీర్లు ఇట్టి ప్రక్రియ పై పూర్తి స్థాయి లో చైతన్యం కలిగిస్తారని మేయర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు గుండు చందన పూర్ణ చందర్ బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్ సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఎం హెచ్ ఓ డా.రాజేష్ హెచ్ ఓ లక్ష్మారెడ్డి టి ఎం సి రమేష్ సానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీను ఆస్కి ప్రతినిధులు డా.రాజ్ మోహన్ అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ జిల్లాలోని వెల్ఫేర్ హాస్టల్స్, గురుకులాలు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీవీబీల్లో) ఏర్పాటు చేసిన ప్రత్యేక కంప్లైంట్ బాక్స్‌లకు అందిన ఫిర్యాదులపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం జిల్లా కలెక్టరేట్ ఛాంబర్లో సంబంధిత శాఖాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. విద్యార్థుల సమస్యలను అత్యంత ప్రాధాన్యంగా పరిగణించి, హాస్టల్ నిర్వహణలో లోపాలుంటే తక్షణమే సరిదిద్దాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమీక్షలో ముఖ్యంగా ఈ సందర్భంగా విద్యార్థుల నుండి పలు సమస్యలపై ఫిర్యాదుల పెట్టె ద్వారా అందిన ఫిర్యాదులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులు అందించిన పిర్యాదులను పరిగణలోకి తీసుకుని వాలీబాల్ కోర్టులు, మెడికల్ చెక్ అప్ కోసం మెడికల్ సూపర్వైజర్ ఏర్పాటు చేయాలని,నాణ్యత లోపం గల ఆహారం అందిస్తున్నారని, పేరెంట్స్ తో మాట్లాడడానికి టెలిఫోన్ సౌకర్యం కల్పన,భోజనం నాణ్యత, రోజు వారీ సరఫరాపై అందిన ఫిర్యాదులు.ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, వాటిని వెంటనే పరిష్కరించేలా సంబంధిత విభాగాల అధికారులకు కలెక్టర్ కఠిన ఆదేశాలు జారీ చేశారు.అధికారులు వెంటనే చర్యలు చేపట్టి నివేదిక సమర్పించాలన్నారు.గీజర్స్, బ్లాంకెట్స్ లభ్యతపై ప్రత్యేక సమీక్ష చేసి హాస్టల్స్‌లో చలికాలం వేడి నీటి సౌకర్యం (గీజర్స్) లభ్యతపై కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించారు.అవసరమున్న హాస్టల్స్ వివరాలతో కూడిన నివేదికలను తక్షణమే సమర్పించాలని సంక్షేమ విభాగ అధికారులను ఆదేశించారు.ప్రతి రెసిడెన్షియల్ పాఠశాల, హాస్టల్ వారీగా హాట్ వాటర్ గీజర్స్, ఉలెన్ బ్లాంకెట్స్ వంటి తగిన వసతులు అందుబాటులో ఉన్నాయా లేదా అని పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.



హాస్టల్ విద్యార్థుల వసతి, భోజనం, శుభ్రత, భద్రత, రోజువారీ ఆహార సరఫరా, డీలర్ల ద్వారా బియ్యంపప్పులు వచ్చే విధానం, ఆహార నాణ్యతపై కలెక్టర్ సమగ్రంగా ఆదేశాలు జారీ చేశారు. సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, ఎస్సీ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్, తెలంగాణ మోడల్ స్కూల్స్, కేజీవీబీ హాస్టల్స్ సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు.హాస్టల్స్‌లో పారదర్శకత, బాధ్యతాయుత నిర్వహణకు అధికారులు, వార్డెన్‌లు, సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి పుష్పలత, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులు భాగ్యలక్ష్మి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సౌజన్య, మైనారిటీ వెల్ఫేర్ అధికారి రమేష్, , జి సి డి ఓ ఫ్లోరెన్స్, ఆర్ సి ఓ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వాహనాల మరమత్తులో జాప్యం లేకుండా చూడండి

## బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.ఎస్ వి వెహికల్ షో రూం లోని వాహనాల ఆకస్మికం గా తనిఖీ. ట్రాన్స్ఫర్ స్టేషన్ లో కంపాక్టర్ లకు యుద్ధ ప్రతిపాదికన మరమత్తులు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వాహనాల మరమత్తులో జాప్యం లేకుండా చూడాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. బుధవారం మమునూరు ప్రాంతం లో గల ఎస్ వి వెహికల్ షో రూం లో మరమత్తుల కోసం వచ్చిన బల్దియా వాహనాలను, పోతన నగర్ లోగల సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ ను కమిషనర్ ఆకస్మికం గా తనిఖీ చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ ఎస్వీ ఇంజనీరింగ్ వెహికల్స్ షో రూం లో మరమ్మతుల కోసం వచ్చిన బల్దియా కు చెందిన వాహనాలను ఆకస్మిక తనిఖీ చేపట్టి వాహనాలకు ఎంత సమయం లో రిపేర్ లు పూర్తి చేస్తున్నారని, వాహనాలకు ఎన్ని రకాల మరమత్తులు చేపడుతున్నారని యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ వాహనాల మరమత్తులో జాప్యం లేకుండా చూడాలని షో రూం లో ఆలస్యం జరిగితే అట్టి ప్రభావం శానిటేషన్ పై పడుతుందని కావున బల్దియా వాహనాలు రిపేరింగ్ కు వచ్చిన తరుణం లో సాధ్యమైనంత తొందరగా పూర్తి చేసి పంపించాలని కమిషనర్ అన్నారు.బల్దియా పోతన నగర్ లో



నిర్వహిస్తున్న సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ ను కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించిన సందర్భం గా అధికారులు 3 కంపాక్టర్ లు సాంకేతిక కారణాల వల్ల నిలిచి పోయాయని తెలియజేయగా సంబంధిత దేవాజ్ఞ ఏజెన్సీ వెంటనే పూర్తి చేసి చెత్త తరలింపులో జాప్యం లేకుండా ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షించాలని కమిషనర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఈఈ లు మహేందర్ రవి కుమార్ మాధవి లత ఏఈ లు సంతోష్ ఫణి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

తెలంగాణ జాగృతి వరంగల్ జిల్లా మహిళా అధ్యకురాలు నూకల రాణి ఆధ్వర్యంలో ఈరోజు గోవిందరాజు ల గుట్ట గ్రేటర్ వరంగల్ దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా కమిటీ సభ్యులకు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా అంబటి రాజేందర్ ఊరుకొండ అశోక్ అబ్దుల్ షబ్బీర్ పాకాల మనోహర్ బొల్లోజు మురళి ను తెలంగాణ జాగృతి తరుపున ఘనంగా సన్మానించడం జరిగింది ఈకార్యక్రమం లో ఈస్ట్ మహిళా కన్వీనర్ కాల్వల తిరుమల. కూచన రాహుల్. రేష్మ మంజుల. జ్యోతి.మహిళాలు పాల్గొని సన్మానించారు.



# ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు టిడి జేఏసీ ఆధ్వర్యంలో నేలకొండపల్లి మండల దివ్యాంగులు ఘనంగా నిర్వహిచిన్నారు...సంఘ సభ్యుడుమామిడి కొండలరావు కి 50 వేల రూపాయలు విలువచేసే బ్యాటరీ త్రీ వీలర్ పదిమంది పేర్లు రాసి లాటరీ తీశారు..అందులో మామిడి కొండలరావు పేరు రావడంతో సంఘం తరఫున ఉచితంగా అందించినారు.... దివ్యాంగులందరూ సంఘ చైర్మన్ పీవీ చలమయ్యను ఘనంగా సత్కరించారు.. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు సలహాదారులు గడిపూడి భాస్కర రావు దేగల వేణు డాక్టర్ నాగేశ్వరరావు తేజావత్ వెంకట్ ఇస్లావత్ రామారావు మీరా కొరివీరన్నపిల్లి నాగరాజు స్వామి ఉపేందర్ పి పుల్లయ్య నాగేశ్వరరావు అధిక సంఖ్యలో అన్ని గ్రామాల నుండి దివ్యాంగులు పాల్గొన్నారు కర్నాటి భాను ప్రసాద్ సీతారాం బాబు నేలకొండపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ కుమార్ గారు సిఐటియు నాగేశ్వరరావు పాల్గొన్నారు అనంతరం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ కేకును కట్ చేయడం జరిగింది తదుపరి గోపాలకృష్ణయ్య మామిడి తోటలో వనభోజనాలు ఏర్పాటు చేశారు...



# 40వ డివిజన్లోని గుండు మైసమ్మ ట్రాన్స్ఫారం ఫీడర్లో ఓవర్ లోడ్ తో

## ఉర్సు ప్రతాప్ నగర్ లో ఇళ్లల్లోని ఎలక్ట్రిక్ గృహపకరణాల దగ్ధం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.


40వ డివిజన్లోని గుండు మైసమ్మ ట్రాన్స్ఫారం కు సంబంధించిన ఫీడర్ ఓవర్ లోడ్ కావడం వలన ఉర్సు ప్రతాప్ నగర్ లోని పలు ఇళ్లల్లోని ఎలక్ట్రిక్ సంబంధించిన వస్తువులు పొగలు వచ్చి పాడైపోయినవి కార్పొరేటర్ మరుపల్ల రవి వెంటనే ఎలక్ట్రికల్ డి ఈ శంకేసి మల్లికార్జున్ ఏ డి ఈ పి నాగేశ్వరరావు ఏ ఈ ఈ డి సంపత్ లకు తెలియపరిచినారు వెంటనే లైన్మెన్లు విచ్చేసి కరెంటును ఆఫ్ చేసి పలు ఇళ్లను పరిశీలించినారు సిబ్బంది ఓవర్ లోడ్ కరెంట్ ను నియంత్రించి మళ్లీ కరెంట్ ను సరఫరా చేసినారు కార్పొరేటర్ మరుపల్ల రవి మాట్లాడుతూ పలు ఇండ్లలో కాలిపోయిన వస్తువులను పరిశీలించి కరెంటు వస్తువులకు ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# వైరా మండలం విప్పలమడక గ్రామంలో మాజీ సర్పంచ్ ముత్తమల సంపూర్ణ విజయరాజు దంపతులతోపాటు 100 కుటుంబాలు సిపిఎం పార్టీలో చేరిక

నీలగిరి వార్త వైరా:/

వైరా మండల గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న విప్లమడక మాజీ సర్పంచ్ ముత్తమల సంపూర్ణ విజయరాజ్ దంపతులతో పాటు 100 కుటుంబాలు సిపిఎం పార్టీలో చేర్పించడం జరిగింది.పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి స్వాగతించిన సీపిఎం డివిజన్ అధ్యక్షులు భూక్యా వీరభద్రం,తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబుసర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ముత్తమాల సంపూర్ణ కు మద్దతు తెలిపిన బీఆర్ఎస్ జనసేన పార్టీ నాయకులు



# స్నానాల లక్ష్మి పురం పంచాయతీ సర్పంచ్ ఏకగ్రీవం

నీలగిరి వార్త వైరా:/

వైరా మండలం స్నానాల లక్ష్మిపురం గ్రామపంచాయతీ సర్పంచ్ పదవి ఏకగ్రీవం. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నూతి వెంకటేశ్వరరావు ఏకగ్రీవం ఎన్నికైనట్లు గ్రామపంచాయతీ ఆ పార్టీ నేతలు తెలిపారు. దీంతో ఆ పార్టీ నేతలు. కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. కాగా డిసిసి అధ్యక్షుడు నూతి సత్యనారాయణ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చిత్రపటానికి పాలాభిషేకం చేశారు



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

## డబ్బు, మద్యం, మాంసానికి ఓటును అమ్ముకోవద్దు

### టి ఎ వై ఎస్ జిల్లా అధ్యక్షులు క్యాదాసి ప్రభాకర్

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

గ్రామ అభివృద్ధి కోసం ఆరాటపడే సేవకుడినే నాయకుడిగా ఎన్నుకోవాలని అంబేద్కర్ యువజన సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు క్యాదాసి ప్రభాకర్ అన్నారు. డబ్బుకు, మద్యానికి లొంగితే జరగబోయే దుష్పరిణామానాలపై కొత్తపల్లి మండలం కమాన్ పూర్ గ్రామంలోని ప్రధాన కూడల్లా వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్య పరుస్తున్నట్లు తెలిపాడు. ఎన్నికల్లో ఓటు ప్రాముఖ్యత గురించి వివరించారు. ఇక కమాన్ పూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి ఎస్సీ రిజర్వేషన్ కీ నోచుకోక సుమారు 30 ఏళ్లు అవుతుందన్నారు. గ్రామంలో ఎస్సి సామాజిక వర్గానికి చెందిన జనాభా మూడో స్థానంలో ఉన్నప్పటికీ రిజర్వేషన్ కేటాయించడం లేదని వాపోయారు. గ్రామ అభివృద్ధి జరగాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల శ్రేయస్సు కోరే నాయకున్ని ఎన్నుకోవాలని ఆయన పులుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నౌండ్ల వెంకటేష్, చిర్ర బాలయ్య, మారుపాక లక్ష్మణ్, నవుండ్ల రాజేశం చిర్ర భాస్కర్, మరుపాక తేజ, తోడేటి సాయి, క్యాదాసి ఈశ్వర్, క్యాదాసి శశి కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు ముఖ్య అతిథిగా శ్రీలత పాల్గొన్నారు

### విద్యార్థులందరికీ చేత బాల్య వివాహాలపై ప్రమాణం చేయించారు...

బాల్య వివాహాలను అరికట్టే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉంది... విద్యార్థిని విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి....ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త..కామారెడ్డి పట్టణ కేంద్రంలో బుధవారం రోజుమహాత్మా గాంధీ జ్యోతిబాపులే స్కూల్ హరిజనవాడలో బాల్య వివాహ్ ముక్త్ భారత్ లో భాగంగా బాల్య వివాహాలు నివారణ చట్టం 2006 పై అవగాహన కార్యక్రమంనిర్వహించారుఈ కార్యక్రమంలో కామారెడ్డిప్రాజెక్టు శ్రీలత మేడంమరియు కామారెడ్డి జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది దత్తు, వీణా, సవిత,పాల్గొనివిద్యార్థులకు బాల్య వివాహాల చట్టపరమైన అంశాలు, ప్రమాదాలు మరియు నివారణ చర్యల గురించి వివరించారు.తరువాత విద్యార్థులందరిచేత బాల్య వివాహాల నివారణ కు చెప్పే ప్రతిజ్ఞ చేయించారు.పలువురు ముఖ్య అధికారులు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో ఇప్పటికీ కొన్ని చోట్ల జరుగుతున్న బాల్య వివాహాలనుఅరికట్టేందుకు ప్రతిపౌరుడుముందుకురావాలని, చిన్నారుల రక్షణ కోసం ఏర్పాటు చేసిన ఉచిత టోల్ ఫ్రీ నంబర్లు 1098, 100, 112 కు వెంటనే సమాచారం అందించాలని పౌరులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మానవ అక్రమ రవాణా నివారణ విభాగం పోలీస్ రాజేందర్, సైబర్ క్రైమ్ ప్రవీణ్ పాఠశాల ప్రిన్సిపాల్ మాధురి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## రోటరీ క్లబ్ కామారెడ్డి ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యంగుల దినోత్సవ వేడుకలు

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి**







కామారెడ్డి లోని విఆర్కే జూనియర్ కళాశాలలో ప్రపంచ దివ్యాంగుల దినో త్సవాన్ని పురస్కరించుకొని రోటరీ క్లబ్ కామారెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్ర మం లో రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల లెక్చరర్ డాక్టర్ విట్టల్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రపంచ దివ్యా ంగుల దినోత్సవాన్ని గుర్తు చేసుకుంటూ ప్రతి ఒక్కరిని గౌరవించాలి.వాళ్లకు తగిన చేయూతనివ్వాలని ,తగిన సౌక ర్యాలను అందించాలనే ఆలోచనతో రోటరీ క్లబ్ అనేక సేవా కార్యక్రమాలు చేస్తుంది. దివ్యాంగుల యొక్క అవసరాలను, వాళ్లకు కొన్ని సౌకర్యాలు కల్పించడానికి రోటరీ క్లబ్ ఎప్పుడు ముందుంటుందని అన్నారు.ఎంతోమంది దివ్యాంగులు ఉన్నప్పటికీ వారిని మనలో ఒకరిగా భావించి ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మన పైన ఉంటుందని తెలియజేశారు.అలాగే ఈరోజు న్యాయవాదుల దినోత్సవంపురస్కరించుకొని ఓకేట్స్ డేనీనిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో అడ్వకేట్ శ్యామ్ గోపాల్ , సూర్య ప్రసాద్ గారి నీ సన్మానించారు. ప్రపంచ దివ్యాంగుల రోజును పురస్కరించుకొని పోచవ్వ, నవీన్ రెడ్డి,మల్లయ్య, హఫీజ్ బేగం తదితరులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు శంకర్ , సెక్రెటరీ సబ్బాని కృష్ణ హరి విఆర్కే జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డిలో కత్తిపోట్ల కలకలం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి శివారులో కత్తిపోట్ల ఘటన కలకలం రేపింది. మున్సిపాలిటీ పరిధిలోని రామేశ్వర్ పల్లి శివారులో బుధవారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది.స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. మున్సిపల్ పరిధిలోని రామేశ్వర్ పల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నివాసముండే యువకుడు సుతారి రాజశేఖర్(30)తో స్థానికంగా నివాసముండే గంగని ప్రవీణ్ అలియాస్ చింటూ అనే మరో యువకుడు మద్యం తాగాడు. అనంతరం వీరి మధ్య గొడవ జరిగి అదికాస్తా కత్తిపోట్లకు దారి తీసింది.సుతారి రాజశేఖర్?పై గంగని ప్రవీణ్ అలియాస్ చింటూ కత్తితో దాడిచేసి తీవ్రంగా గాయపరిచాడు. కత్తిపోట్లతో రాజశేఖర్? తీవ్రంగా గాయపడ్డాడు. స్పందించిన స్థానికులు వెంటనే రాజశేఖర్?ను చికిత్స నిమిత్తం ముందుగా జిల్లా కేంద్ర ఆస్పత్రికి తీసుకొచ్చారు. పరిస్థితి విషమించడంతో అక్కడి నుంచి నిజామాబాద్ జీజీహెచ్? కు తరలించారు. సంఘటనా స్థలాన్ని కామారెడ్డి రూరల్ సీఐ రామన్ సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మూడవ విడత నామినేషన్ ల స్వీకరణ సందర్భంగా కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

మూడవ విడత నామినేషన్ ల స్వీకరణ సందర్భంగా తాడ్వాయి మండలం కన్కల్ గ్రామ పంచాయితీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్.తాడ్వాయి మండలం లోని కన్కల్ గ్రామ పంచాయతీలో నిర్వహించిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం సందర్శించారు. నామినేషన్ స్వీకరణ ప్రక్రియ నిబంధనల కనుగుణంగా చేపట్టాలని,సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్ని నామినేషన్లు దాఖలు అయ్యాయని అడిగి తెలుసుకొని, రెండవ విడత నామినేషన్ల పరిశీలన (స్క్రూటినీ) , విత్ డ్రావెల్ జాగ్రత్తగా నిర్వహించాలని అన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే పై అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని, తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా మూడవ విడత నామి నేషన్ లో చివరి రోజు ఎక్కువ వేసే అవకాశం ఉన్నందున అధికారులు ముందుగానే ప్రజలకు అవగాహన కల్పించి రోజూ వారిగా నామినేషన్ లు వేసే విధంగా చర్యలు తీసుకోవాలని, చివరి రోజు ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. కామారెడ్డి లో స్థానిక సంస్థల ఎన్నికల మొదటి దశ నామినేషన్ ప్రక్రియ నవంబర్ 27, 2025 న ప్రారంభమై 29 నవంబర్ 2025 న విజయవంతంగా ముగిసిందని



మొదటి విడతలో మొత్తం 10 మండలాల్లో విస్తృతంగా నామినేషన్ దాఖలు అయ్యాయని,నామినేషన్ వివరాలు1520 వార్డులకు మొత్తం 3833 నామినేషన్లు దాఖలయ్యాయి.167 సర్పంచ్ స్థానాలకు 1224 మంది అభ్యర్థులు నామినేషన్ లు వేయడం జరిగిందనీ, ఎన్నికల ప్రకారం, పోలింగ్ , లెక్కింపు ప్రక్రియ డిసెంబర్ 11, 2025 న జరగనుందన్నారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ శ్వేత, ఎంపిడిఓ సయ్యద్ సాజిద్ అలీ ఎన్నికల సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడును వెనక్కు తీసుకోవాలి

### మర్ల సాయిబాబు

**నీలగిరి వార్తల రెడ్డి ప్రతినిధి**

తెలంగాణ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం కామారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జి, స్థానిక ఎల్లారెడ్డి మండల్ వ్యవస్థాపక అధ్యక్షులు, మహామేస్త్రి మర్లు సాయి బాబు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**మర్లు సాయి బాబు డిమాండ్లు మరియు వ్యాఖ్యల సారాంశం:**

నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు: కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు (కార్మికుల పరిహార చట్టం–2019, పారిశ్రామిక సంబంధాల చట్టం–2020, సామాజిక భద్రతా చట్టం–2020, వృత్తి భద్రత, ఆరోగ్యం, పని ప్రదేశాల్లో పరిస్థితుల చట్టం–2020) అమలులోకి తీసుకురావడం సిగ్గుచేటు అని, వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

**కార్మికులకు అన్యాయం:**

29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్‌లుగా మార్చడం వల్ల కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఇది కార్పొరేట్ సంస్థలకు కార్మికుల శ్రమశక్తిని చౌకగా అందించడమే అవుతుందని అన్నారు.

**కార్పొరేట్ సంస్థలకు లబ్ధి:**

మోదీ ప్రభుత్వం కార్మికుల శ్రమను కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతోందని ఆరోపించారు. పెట్టుబడిదారులు, కార్పొరేట్ల ప్రయోజనాలే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని, లేబర్ కోడ్స్ అమలే దీనికి నిదర్శనమని అన్నారు.

**హక్కుల ఉల్లంఘన:**

కొత్త లేబర్ కోడ్‌ల వల్ల యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కు మరియు సమ్మె చేసే హక్కు వంటి న్యాయమైన హక్కులు కాలరాయబడుతున్నాయని అన్నారు.

**పని గంటల పెంపు:**

గతంలో ఎనిమిది గంటలు పనిచేసే కార్మికులు ఇప్పుడు 12 గంటలు పనిచేయవలసి వస్తుందని అన్నారు.

**44 కార్మిక చట్టాల అమలు:**

కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి:**

నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేసేలా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రి వివేక్ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్తామని తెలిపారు.

**పోరాటానికి పిలుపు:**

నాలుగు లేబర్ కోడ్‌లు వెనక్కి తీసుకోకపోతే, కార్మికులను సంఘటితం చేసి కేంద్ర ప్రభుత్వం కళ్ళు తెరిచే విధంగా ధర్నాలు, రాస్తారోకోలు చేపడతామని



హెచ్చరించారు.ఈ పోరాటానికి తెలంగాణ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు.

**మహామేస్త్రి మర్లు సాయి బాబు హెచ్చరిక:**

“అధికారం ఉంది అని నరేంద్ర మోదీ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడు తున్నారు. నాలుగు లేబర్ కోడ్ లు తెచ్చి కార్మిక హక్కులను బీజేపీ ప్రభుత్వం హరించి వేస్తుంది. ఈ నాలుగు లేబర్ కోడ్ లను కేంద్రం వెంటనే రద్దు చేయాలి.

## సమాజ సేవలో ఐటి నిపుణుడి అడుగులు

### సర్పంచ్‌గా ప్రజాసేవకు సిద్ధమైన అంగోత్ రవి కుమార్

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి:**

**డిసెంబర్ 3 :**

పెద్దపల్లి జిల్లా యువతలో సేవాభావంతో, సమాజానికి తిరిగి ఇవ్వాలనే తపనతో ముందుకు సాగుతున్న వ్యక్తుల్లో అంగోత్ రవి కుమార్ ఒకరు. 03-08-1990 న పెద్దపల్లి జిల్లా టిటిఎస్ అంతర్గాంలో జన్మించిన రవికుమార్, చిన్ననాటి నుంచే విద్యపై ఆసక్తి, క్రమశిక్షణ, పట్టుదలతో ఎదుగుతూ, దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ఉన్న నిట్ రాయ్‌పూర్ లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. తరువాత సాఫ్ట్‌వేర్ రంగంలో దాదాపు 10 సంవత్సరాల అనుభవం సొంతం చేసుకున్నారు. ఉద్యోగంలో ఉన్నప్పటికీ, సమాజం కోసం సేవ చేయాలనే సంకల్పంతో టిటిఎస్ అంతర్గాం లో 2021లో డాక్టర్.ఏ.పి.జె. అబ్దుల్ కలా ం చారిటబుల్ ట్రస్ట్ ను స్థాపించారు. గత నాలుగు సంవత్సరాలుగా ఈ ట్రస్ట్ ద్వారా గ్రామీణ యువత భవిష్యత్తును మార్చే దిశగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు.ఇప్పటి వరకు ట్రస్ట్ ద్వారా 50 మంది నిరుద్యోగ యువతకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు కల్పించడం, ఉచిత శిక్షణలు, మాక్ ఇంటర్వ్యూలు, రిజ్యూమ్ బిల్డింగ్ వంటి అవకాశాలు కల్పించడం రవికుమార్ విశేష సేవల్లో ప్రధానమైనవి.“జ్ఞానం సమాజానికి ఉపయోగపడాలి” అనే అబ్దుల్ కలాం సూక్తిని నమ్మి, అదే మార్గంలో నడుస్తూ గ్రామీణ ప్రతిభకు వెలుగు చూపిన రవికుమార్ , ఇప్పుడు ప్రజల అభ్యర్థనతో సర్పంచ్ అభ్యర్థిత్వం ప్రకటించారు.టీటీఎస్ అంతర్గాం సర్పంచ్‌గా గెలిపిస్తే మరింత పెద్ద సేవలు, మరింత పెద్ద అవకాశాలు అభ్యర్థిత్వం ప్రకటించిన రవికుమార్ మాట్లాడుతూ“మీరు నన్ను సర్పంచ్‌గా గెలిపిస్తే, ఇప్పటి వరకు చేసిన సేవకన్నా 10 రెట్లు ఎక్కువ పని చేసి చూపిస్తా.”అని గ్రామ ప్రజలకు హామీ ఇస్తున్నారు. ప్రత్యేక ఉపాధి హామీ కార్యక్రమాలు గ్రామంలోని ప్రతి నిరుద్యోగ యువకుడికి ఉచిత ఐటి ట్రైనింగ్ సెంటర్ స్థాపన,100 మందికి పైగా యువతకు క్యాంపస్ డ్రైవ్స్ నిర్వహించి ఉద్యోగ అవకాశాలు,మహిళలకు ప్రత్యేకంగా డిజిటల్ స్కిల్స్ ట్రైనింగ్,స్కూళ్లలో చదువుతున్న పిల్లలకు ఫ్రీ కంప్యూటర్ ఎడ్యుకేషన్ కార్యక్రమం ప్రారంభం, గ్రామాభివృదియువ అభివృద్ధి ప్రధాన లక్ష్యాలు, ప్రతి గల్లీకి మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీరు, రోడ్లు, వీధి దీపాలుఅన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారం,గ్రామంలోని ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రత్యేక స్కాలర్‌షిప్ పథకాలు,పెద్ద ఎత్తున స్వయం ఉపాధి అవకాశాలు, చిన్న వ్యాపారాలకు ఆర్థిక సహాయ పథకాలు,“మీ ఓటు మీ కుటుంబానికి భరోసా “నేను ఉద్యోగాన్ని వదిలి కాదు మీరు నమ్మినప్పుడు నా జీవితాన్నే సమాజానికి అంకితం చేస్తా. అభివృద్ధి, విద్య, ఉపాధి ఇవే నా మూడు లక్ష్యాలు. మీ ఒక్క ఓటు మీ పిల్లల భవిష్యత్తును మార్చగలదని నమ్మండి.” అని పిలుపునిచ్చారు.



## రిజర్వేషన్ల సాధనకై ఈ నెల 8,9 న డిల్లీలో జరిగే ధర్నాను,10 న జరిగే ఓబీసీ జాతీయ సదస్సును విజయవంతం చేద్దాం

### స్థానికంగా 42 శాతం చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖబడ్జెట్లో బీసీ వాటకై చలో ఢిల్లీ పొలాస నరేందర్ జిల్లా అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘము ఉమ్మడి కరీంనగర్ ఉత్తరతెలంగాణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్య, ఉపాధి ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ డిసెంబర్ 8,9 తేదీల్లో డిల్లీలో జంతర్మంతర్ వద్ద రాష్ట్ర బీసీ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టే ఆందోళన కార్యక్రమాన్ని అలాగే డిసెంబర్ 10 న ఢిల్లీలోనే జరుగు ఓబీసీ జాతీయ సదస్సును సైతం విజయవంతం చేయుటకు గాను, వేములవాడ బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాల కార్యాలయంలో జరిగిన బీసీ ముఖ్య నేతల సమావేశంలో పాల్గొన్న బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనీ బీసీ సాధికారిత సంఘాలకు డిల్లీలో జరుపతలపెట్టిన ఆందోళన కార్యక్రమాలను వివరించి “చలో డిల్లీ” పిలుపు నిచ్చారు.బీసీలకు రాజ్యాం చట్టబద్ధంగా 42 శాతం స్థానిక ఎన్నికల్లో విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాల్సిన బాధ్యత అంతే కాకుండా బీసీ జనాభా రాష్ట్రంలో,దేశంలో 60 శాతం వరకు ఉన్నందున బీసీలకు చట్ట సభల్లో 50 శాతం రాజ్యాంగ బద్దంగా, చట్టబద్ధంగా కల్పించాలని,కేంద్ర ప్రభుత్వంలో బీసీల సంక్షేమానికి ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని,బీసీ జనాభా దామాషా ప్రకారం రాష్ట్ర,కేంద్ర బడ్జెట్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ డిల్లీలో డిసెంబర్ 8,9,10 తేదీల్లో జరుగు కార్యక్రమాల్లో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని పొలాస నరేం దర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని బీసీ సాధికారిత సంఘాలను కోరారు.ప్రస్తుతం జరుగుచున్న శీతాకాల సమావేశాలలో పార్లమెంటును స్తంభింప జేసి బీసీల పట్ల చిత్తశుద్ధినీ నిరూపించుకోవాలి సమావే శంలో బీసీ సాధికారత సంఘం నేతలు చింతలకోటి రామస్వామి గౌడ్ ఉయ్యాల భూమయ్య గౌడ్ కత్రోజు ప్రభాకర్ బుర్ర దశ గౌడ్ ఒన్నారపు శ్రీనివాస్ ఆసంపెల్లి దేవయ్య బుర్ర శ్రీనివాస్ తూమ్ రాజు నాయిబ్రహ్మన రాజు ముద్రకొల గణేష్ పిప్పరి శ్రీకాంత్ కుంభం రవి తదితరులు పాల్గొన్నారు.





## ఈ నెల డిసెంబర్ 26వ తేదీన ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం

### వేములవాడ మాతృశ్రీ హాస్పిటల్ లో ఏర్పాట్లుఅర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సంతోష్ కుమార్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీన శుక్రవారం ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం నిర్వహించనున్నారు ఈ మేరకు వేములవాడ పట్టణంలోని మాతృశ్రీ హాస్పిటల్ లో ఏర్పాట్లు చేస్తున్నారు సోమవారం ఉదయం 09.00 గంటల నుంచి మధ్యాహ్నం 01.00 గంటల వరకు శిబిరం నిర్వహించనున్నారు.

**ఆపరేషన్ చేయించుకోవాలనుకునే వారు..**

ఆపరేషన్ చేయించుకోవాలనుకునే వారు తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులు, రూ. 220 రక్తం పరీక్ష కోసం చెల్లించాలి. తినడానికి ఒక ప్లేట్, గ్లాస్, రెండు దుప్పట్లు వెంట తీసుకురాగలరు. ఉచిత బోజన వసతి కల్పించడం జరుగుతుంది.

**ఉచితంగా బస్సులో తీసుకువెళ్లి, మళ్లీ..**

కంటి ఆపరేషన్ చేయించుకునే వారిని వేములవాడ నుంచి రేకుర్తి కంటి ఆసుపత్రికి ఉచితంగా బస్సులో తీసుకువెళ్లి, మళ్లీ తీసుకురావడం జరుగుతుంది. ఆపరేషన్ చేసిన తర్వాత ఉచితంగా మందులు కంటి అద్దాలు ఇవ్వబడును.

**సద్వినియోగం చేసుకోవాలి**

కంటి ఆపరేషన్ చేయించుకునే వారు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ వేములవాడ అధ్యక్షుడు డాక్టర్ సంతోష్ కుమార్ కోరారు. కావలసిన పత్రాలు వెంట తీసుకురావా

**పూర్తి వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు**

డాక్టర్ సంతోష్ కుమార్ 90003 02223లయన్ బచ్చు వంశీకృష్ణ 91776 81744లయన్ డాక్టర్ కోయినేని ప్రవీణ్ 97044 28009 ఇట్టి ఉచిత కంటి ఆపరేషన్ చేయించుకునే వారు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ వేములవాడ వారు ప్రజలను కోరారు.

# ఎన్నికలకు ముందే కరీంనగర్లో బీఆర్ఎస్ తుడిచిపెట్టుకుపోవడం ఖాయం

**స్థానిక ఎన్నికల్లో ఒక్క స్థానం గెలవదు..ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు..కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**

**కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న ఖాజీపూర్ సర్పంచ్ అభ్యర్థి సోమినేని తిరుపతి..**

కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త

బీఆర్ఎస్ గ్రాఫ్ కరీంనగర్లో రోజురోజుకు పడిపోతుండడంతో కాంగ్రెస్ లో చేరాను.. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే కరీంనగర్లో బీఆర్ఎస్ పార్టీ తుడిచి పెట్టుకుపోవడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆరోపించారు బీఆర్ఎస్ పార్టీ కేడర్లో నిరాశ నిస్పృహ అలుముకుందని ఆరోపించారు. వారిని పట్టించుకునే నాయకుడు లేరని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కరీంనగర్లో బీఆర్ఎస్ నాయకుడు, ఖాజీపూర్ సర్పంచ్ అభ్యర్థి సోమినేని తిరుపతి వెలిచాల రాజేందర్ రావు ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాజేందర్ రావు ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికలకు ముందే కరీంనగర్లో బీఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందని దుకాణం బంద్ కాబోతుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ కరువైందనీ, ప్రజలు పట్టించుకోవడంలేదని అందుకే నాయకులు పార్టీకి దూరంగా ఉంటు న్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఖాజీపూర్ సర్పంచ్ అభ్యర్థి తిరుపతి తన ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారని పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలంతా పనిచేసే వారికి పట్టం కట్టాలని కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సబ్బండ వర్గాల అభివృద్ధి పెద్ద ఎత్తున జరుగుతున్నదని పేర్కొన్నారు. అనంతరం సర్పంచ్ అభ్యర్థి తిరుపతి మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు అవలంబిస్తున్న విధానాలు నచ్చక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్లో చేరానని తిరుపతి పేర్కొన్నారు. వెలిచాల రాజేందర్రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కరీంనగర్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ చెందిన నాయకులు సర్పంచులు గా గెలవబోతున్నారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మరింత పటిష్టం కానుందని రాజేందర్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ అభ్యున్నతికి పాటుపడతానని తిరుపతి తెలిపారు.



# పడిపూజల్లో పాల్గొన్న మాజీ జడ్పిటిసి ల ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఉమ్మన్నగారి మోహన్ రెడ్డి

నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి



మేడ్చల్ జిల్లా కొంపల్లిలో బుధవారం జరిగిన అయ్యప్ప స్వామి పడిపూజలు కళాత్మకంగా, భక్తి శ్రద్ధల మధ్య నిర్వహించబడ్డాయి. అరుణ రెడఅన్నపూర్ణ దంపతుల ఆధ్యాత్మిక సత్సంకల్పంతో జరిగిన ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సంద ర్భంగా మాజీ జడ్పిటిసి ల ఫోరం రాష్ట్ర కార్య దర్శి ఉమ్మన్నగారి మోహన్ రెడ్డియు పాల్గొని స్వామివారి సేవలో భాగమయ్యారు. భక్తులతో మాట్లాడుతూ“ప్రతి వ్యక్తి జీవితంలో ఆధ్యాత్మికతకు ప్రత్యేక స్థానం ఉంది. మనసు నిర్మలంగా ఉండేందుకు, సద్గుణాలు పెంపొం దించేందుకు ఇలాంటి ఆధ్యాత్మిక పూజలు మార్గదర్శకాలు” అని పేర్కొన్నారు.కార్యక్రమంలో భజనలు, అర్చి పూజలు, నైవేద్యాలు ఘనంగా నిర్వహించగా, స్వామి శరణం మంత్రోచ్ఛరణలతో పరిసరాలు మారుమ్రోగాయి.

# బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులకు మనోహర్ రెడ్డి మద్దతు

నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి



కామారెడ్డి జిల్లా నాగిరెడ్డి పేట మండలంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులకు మాజీ జడ్పిటిసి ల ఫోరం ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి పేట జడ్పీటీసీ ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి మద్దతు తెలిపారు. మండల పరిధిలోని 27 గ్రామ పంచాయతీలలో 3 గ్రామ పంచాయతీలు ఇప్పటికే ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, మిగిలిన 24 పంచాయతీల్లో బీఆర్ఎస్ అభ్య ర్థులను గెలిపించాల్సిందిగా ఆయన ప్రజలను కోరారు.మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు . చేయలేదని మరియు ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన సన్నం వడ్లకు బోనస్గా 6 వేల క్వింటాల ధాన్యం రూపాయల 30 లక్షలు విడుదల చేయలేదని నిర్లక్ష్యం చేశారన్నారు.అకాల వర్షాల వల్ల మూడు వేల ఎకరాల్లో పంటలు నష్టపోయినా, రైతులకు పరిహారం అందలేదని మండిపడ్డారు. రుణమాఫీ విషయంలో యాభై శాతం రైతు ల కు మాత్రమే మాఫీ జరిగి, మిగతా అర్హులైన రైతులు ఇప్పటికీ ఎదురుచూస్తున్నారని విమర్శిం చారు.స్థానిక ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ను విశ్వసించి, అత్యధికంగా తమ అభ్యర్థులను గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

# పెళ్లి కానీ యువతికి అబార్షన్ చేసిన ప్రైవేట్ వైద్యుడు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ప్రభుత్వం, అధికారులు ఎన్ని కఠిన నిబంధనలు అమలు చేస్తున్నా ఏదో ఒక దారిలో కొంతమంది వైద్యులు కాసులకు కక్కుర్తి పడి గర్భస్థ పిండాలను చిదిమేస్తూ అబార్షన్లు చేస్తూనే ఉన్నారు. ఇదివరకు కామారెడ్డి జిల్లా కేంద్రంలో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తూ పుట్టబోయే బిడ్డ ఆడపిల్ల అని తెలియగానే అబార్షన్లు చేస్తూ అధికారులకు దొరికిపోగా ఆసుపత్రిని సీజ్ చేసి వైద్యులపై కేసులు నమోదు చేసిన విషయం మరిచిపోకముందే మరో వైద్యుడు కూడా ఓ పెళ్లి కాని యువతికి సుమారు ఆరు నెలల గర్భాన్ని అబార్షన్ చేసి తొలగించినట్లు తెలుస్తోంది. తాడ్వా యి మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతీ యువకుడు ప్రేమించుకున్నారు. ఈ క్రమంలోనే సదరు యువతి గర్భం దాల్చడంతో విషయం ఇరు కుటుంబ సభ్యులకు తెలిసింది. దీంతో ఇరు కుటుంబాల తల్లిదండ్రులు వారి పెళ్లికి అంగీకరించలేదు. అంతేకాకుండా యువతి యువకులకు ఇద్దరికీ మరో పెళ్లి సంబంధాలు సైతం కుదుర్చుకున్నట్లు తెలిసింది. అప్పటికే అమ్మాయి గర్భవతి కావడంతో ఈ గర్భాన్ని తొలగించేందుకు ఓ ప్రైవేట్ వైద్యుడిని ఆశ్రయించారు. సదరు వైద్యుడు అబార్షన్ చేయడానికి 70 వేల రూపాయలకు ఒప్పందం కుదుర్చు కున్నారు. ఇందులో భాగంగా అబార్షన్ సమయంలో 50,000 చెల్లించగా వైద్యుడు అబార్షన్ చేశాడు. మిగిలిన రూ.20,000 మాత్రం ఇంకా ఇవ్వాల్సి ఉన్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం సదరు యువతి తన ప్రియుడినే వివాహం చేసుకుంటానని మొండికేయడం తో విషయం బయటకు పొక్కింది. దీంతో జిల్లాలో గుట్టుగా అబా ర్షన్లు చేస్తున్న విషయం బయటపడినట్లు స్పష్టం అవుతుంది.



# అమరుడు కాసోజు శ్రీకాంతాచారి 16వ వర్ధంతి ఘన నివాళులర్పించిన బీసీ సాధికారిత సంఘం

**రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షులు ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత అధ్యక్షులు పొలాస నరేందర్**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన మలిదశ ఉద్యమంలో తన ప్రాణాలను అర్పించిన విశ్వబ్రాహ్మణ బీసీ ముద్దుబిడ్డ అమరుడు కాసోజు శ్రీకాంతాచారి 16వ వర్ధంతి సందర్భంగా బుధవారం బీసీ సాధికారిత సంఘం ఘనంగా నివాళులు అర్పించింది శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన వారిలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షులు ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘం ఇన్చార్జి మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ ఉన్నారు. ?ఈ సంద ర్భంగా పొలాస నరేందర్ మాట్లాడుతూ, అమరుడు శ్రీకాంతాచారి ఆత్మబలిదానం మరువలేనిదని కొనియాడారు. “ఓ అమరుడా... నీ ప్రాణత్యాగాన్ని తెలంగాణ సమాజం ఎన్నటికీ మరువదు” అని ఉద్వే గంగా పలికారు. బీసీ బిడ్డగా, విశ్వబ్రా హ్మణ ముద్దుబిడ్డగా శ్రీకాంతాచారి జన్మిం చడం విశ్వబ్రాహ్మణులకు మరియు తెలం గాణ బీసీలకు గర్వకారణమని అన్నారు. ఆయన ప్రాణత్యాగం వెనుక ఉన్న లక్ష్యం సామాజిక తెలంగాణ సాధనేనని నరేందర్ గుర్తుచేశారు. “అసమానతలు తొలగి, బడు గు బలహీనవర్గాలు, అట్టడుగు వర్గాలు, దారిద్రరేఖకు దిగువనున్న వర్గాలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా, విద్య, ఉద్యోగ, ఉపాధి పరంగా ఎదుగుదల చెందాలనే ఆశయంతోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం శ్రీకాంతాచారి ఉద్యమించి, ప్రాణాలర్పించారు” అని వివరించారు. ?ఈ సందర్భంగా ఆయన బీసీ సాధికారిత సంఘం తరపున ఓ రాజకీయ పిలుపుని చ్చారు. “ఇంకా ఎంతకాలం మభ్యపెట్టు కుంటూ మోసాగిస్తారు! మోసపోదాం!! అధికార దిశగా ముందుకు అడుగులు వేద్దాం!!” అని బడుగు బలహీన వర్గాలకు, బీసీ వర్గాలకు పిలుపునిచ్చారు.

# చంద్రన్నకు పాలాభిషేకం చేసిన ఎనిమిదో. బ్లాక్ శ్రీ శక్తి మహిళలు

**మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి**

మార్కాపురం డిసెంబర్ 3. నీలగిరి వార్తా ప్రతినిధి.

ఎనిమిదో వార్డులో చంద్రన్న మార్కాపురం జిల్లా ప్రకటించినటువంటి సందర్భంగా. మార్కాపురం శాసనసభ్యులు. మార్కాపురం పట్టణంలోని అలుగు వద్ద చంద్రబాబు నాయుడుకి. పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అప్పట్లో ప్రత్యేక జిల్లా కోసం 63 రోజులపాటు ఉద్యమం చేశామని చివరికి నిరాహార దీక్షలు చేసిన తర్వాత. అమరావతికి సైకిల్ యాత్ర. ప్రారంభించినప్పుడు.పోలీసులు అరెస్టు చేసిన హాస్పటల్లో బలవంతంగా ఎక్కించారని తదనంతరం ఉద్యమ తీవ్ర రూపం తెలిసిన నారా చంద్రబాబునాయుడు తన జన్మదిన సందర్భంగా ఆరోజు ప్రజల నుంచి వచ్చిన స్పందన చూసి. ప్రత్యేక మార్కాపురం జిల్లా ఇస్తానని వాగ్దానం చేశారని. ప్రభుత్వం ఏర్పడిన ఒకటిన్నర సంవత్సరం కాలంలోనే. మార్కాపురం జిల్లా ప్రకటన చేశారని గుర్తు చేశారు.ఈ వైసీపీ నాయకులకు ప్రత్యేక మార్కాపురం జిల్లాతో ఏమి తోచడం లేదని మార్కాపురం జిల్లా ద్వారా ఏం సాధిస్తారని అవాకులు చవాకులు పేలుతున్నారని మార్కాపురం జిల్లాతో ఈ ప్రాంతం లో నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని. వెనుకబడిన జిల్లా ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు వచ్చి అభివృద్ధి సాధిస్తామని మార్కాపురం పట్టణం దినదినాభివృద్ధి చెంది ఇటు సీత నాగులవరం గ్రామం దాకా, అటు దేవరాజు గట్టు వరకు, ఒంగోలు రోడ్లు గనుల వరకు, ఇటు హనుమాన్ కుంట వరకు మార్కాపురం విస్తరిస్తుందని తద్వారా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతామని చివరకు రైతుల భూములు కూడా రెండు మూడు రెట్లు పెరుగుతాయని భవిష్యత్తులో అనేక పరిశ్రమలు, మెరుగైన వైద్య సదుపాయాలు లభిస్తాయని అన్నారు.ఈ ప్రాంతానికి ఏది తెచ్చిన తానే సాధించాలని వెలుగొండ ప్రాజెక్టు రెండు టన్నెల్ అయినా, మార్కాపురం జిల్లా అయిన, మార్కాపురం జిల్లా ఆసుపత్రి అయిన, త్వరలోనే మార్కాపురం కు ఒక మిర్చి యార్డు సాధిస్తానని అన్నారు. ఏ వైసీపీ నాయకుడైన ఇంతవరకు మార్కాపురం కు ఏం చేశారో చెప్పాలని సవాల్ విసిరారు. మొన్న వచ్చిన మొందా తుఫాన్ అప్పుడు ఈ వైసీపీ నాయకులు ఎక్కడికి పోయారని మేము, ప్రజా ప్రతినిధులు, అధికారులు కష్టంచి పనిచేసి నియోజకవర్గంలో ఎక్కడ ప్రాణ నష్టం ఆస్తి నష్టం లేకుండా చూసామని గుర్తు చేశారు. ఈ వైసీపీ నాయకులు మాత్రం మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ కోటి సంతకాలు అంటూ రోడ్లపై పడి ప్రతి ఊర్లో లక్ష ల రూపాయలు ఖర్చుపెట్టి డప్పు కొట్టించుకుంటున్నారని దీనివల్ల ప్రజలకు ఏ ఉపయోగమో తమకు తెలవటం లేదని ప్రజలు అనుకుంటున్నారని అన్నారు. అనంతరం మహిళలు ప్రత్యేక మార్కాపురం జిల్లా ఇచ్చినందుకు కృతజ్ఞతలు చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, 8వ వార్డు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం కొవ్వూరు మండలం ఐ. పంగిడి గ్రామానికి చెందిన మనపాటి రమేష్ కు రూ. 41,084/- లు, ధర్మవరం గ్రామానికి చెందిన కొత్త వెంకట కృష్ణరావు అనునవారికి రూ. 50,000/- ల చెక్కులను వారి ఇంటివద్ద కలిసి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు అనంతరం అరికిరేవుల గ్రామానికి చెందిన అర్వ శివనారాయణ అనువారికి కొవ్వూరు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో లబ్దిదారునికి రూ. 35,000/- విలువ గల చెక్కును శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వర రావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా అమలు కాని వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకున్న పేద మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో దిసభ్య కమిటీ సభ్యుడు కంఠమణి రామకృష్ణ టిడిపి కొవ్వూరు రూరల్, మండల అధ్యక్షులు బేతిన నారాయణ గారపాటి వెంకట కృష్ణ సూర్యపని చిన్ని , చింతపల్లి సతీష్ , ఆరి కరేవుల సొసైటీ చైర్మన్ చావా శ్రీనివాస్ ఏఎంసీ డైరెక్టర్లు కొప్పాక విజయ కుమార్ , జొన్న బాలకృష్ణ ,గ్రామ కమిటీ అధ్యక్షుడు బొల్లా నాగరాజు యూనిట్ ఇంచార్జ్ పాలడుగుల శ్రీనివాస్ సిద్ధగాని రాంబాబు మడి చర్ల నాగరాజు పెరుగు పోతురాజు పూర్తి జగదీష్ కూటమి నాయకులు పాల్గొన్నారు



# ఎఫ్రాయిము గ్లోబల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమలు

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

కొవ్వూరు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పీ4 కార్యక్రమంలో భాగంగా ఎఫ్రాయిము గ్లోబల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గెడ్డం విలియమ్స్ వారి కుమారుడు మనష్షే బాబు వారి ట్రస్ట్ ద్వారా బుధవారం పలువురికి ఆర్థిక సాయం అందించారు. కొవ్వూరు నియోజకవర్గం చాగల్లు మండలం క్రిస్టియన్ పేటలో అగ్నిప్రమాదంలో ఆటో కాలిపోయిన బాధ్యతలకు 10వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు. గోపాలపురం నియోజకవర్గం వాదలకుంట గ్రామంలో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న దుర్గారావు కి వైద్య ఖర్చులు నిమిత్తం 5 వేల రూపాయలు అందజేశారు. పోలవరం నియోజకవర్గం లో కొయ్యలగూడెం మండలం అచ్చయ్యపాలెంలో నిరుపేద గిరిజన కుటుంబనికి వారి ఇంటి నిర్మాణానికి ట్రస్ట్ ద్వారా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ,జి.మధు , జి.రాహుల్ , సేవకులు స్థానికులు పాల్గొన్నారు.




# హనుమాన్ వ్రతం సందర్భంగా అన్న సమారాధన

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి


తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలో ప్రతి సంవత్సరం మార్గశిర మాసంలో వచ్చే హనుమాన్ వ్రతం సందర్భంగా గుర్రాల పోసియ్య దొర, గ్రామస్తుల ఆధ్వర్యంలో 2000 మందికి అన్న సమాధానం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తాంజనేయ కమిటీ సభ్యులు గుర్రాల పోసియ్య దొర మాట్లాడుతూ..తాడిపూడి గ్రామంలో హనుమాన్ వ్రతం పురస్కరించుకొని 36 సంవత్సరాల నుండి గోదావరి వడ్డున వేంచేసిన భక్త ఆంజనేయ స్వామి గుడి వద్ద గ్రామస్తులు సహకారంతో హనుమంతుడికి ప్రత్యేక పూజాలు నిర్వహించి అనంతరం గొప్ప అన్న సమారాధన కార్యక్రమంఅత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు.దాదాపు 40 సంవత్సరాల క్రితం గోదావరి ప్రవాహంలో దొరికిన హనుమంతుడి విగ్రహాన్ని నది ఒడ్డున ప్రతిష్టించి నిత్యం పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అలాగే మార్గశిర మాసంలో వచ్చే హనుమాన్ వ్రతం పురస్కరించుకుని చుట్టుపక్కల గ్రామా ప్రజలకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఇటువంటి గొప్ప కార్యక్రమం నా చేతుల మీదగా జరగడం నాకు చాలా ఆనందంగా ఉన్నారు. ఈ సందర్భంగాఅన్న సమారాధన కార్యక్రమానికి సహకరించిన తాడిపూడి గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.



# ఘనంగా హనుమాన్ జయంతి

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి హనుమజ్జయంతి సందర్భంగా తాళ్లపూడి మండలం ప్రక్కిలంక గ్రామం లో గల భక్తఅంజనేయ స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు రాజీవ్ కృష్ణ ఆలయాన్ని దర్శించారు. అర్చకులు ఆయనను శాలువా తో సత్కరించారు. ఆంజనేయ దీక్ష తీసుకున్న అల్లూరి విక్రమాదిత్య తో పాటు ఆలయ కమిటీ గాంధీ, విశ్వనాథం లు నాయకులు రాజీవ్ కృష్ణ ను సాదరంగా అహ్వానించారు. అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు.




# కోహ్లీ, రుతురాజ్ గైక్వాడ్ స్వైరవిహారం



రాయ్‌పూర్‌లో దక్షిణాఫ్రికాతో జరుగుతున్న రెండో వన్డేలో రుతురాజ్‌గైక్వాడ్, విరాట్ కోహ్లీ సెంచరీలతో రెచ్చిపోయారు. మొదట్లో బ్యాటింగ్ చేయడానికి భారత్ బ్యాట్స్‌మెన్ కాస్త ఇబ్బంది పడ్డారు. అదే టైంలో సఫారీలు మాత్రం వైడ్ల రూపంలో పరుగులు సమర్పించుకోవడంతో భారత్‌పై ఒత్తిడి పడలేదు. అయితే 62 పరుగుల వద్ద భారత్ రెండు వికెట్లు కోల్పోయింది. అప్పుడు కోహ్లీకి గైక్వాడ్ జత కలిసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. ఈ మ్యాచ్‌లో రుతురాజ్ గైక్వాడ్ 77 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. 105 పరుగులు వద్ద అవుట్ అయ్యాడు. తర్వాత విరాట్ కోహ్లీ 90 బంతుల్లో సెంచరీ చేశాడు. తర్వాత స్కోరు పెంచే క్రమంలో 102 పరుగులకు అవుట్ అయ్యాడు. తన ఇన్నింగ్స్‌లో 7 ఫోర్‌లు, రెండు సిక్స్‌లు కొట్టాడు. మూడు మ్యాచ్‌ల ద్వైపాక్షిక సిరీస్‌లో భారత్ %జం% దక్షిణాఫ్రికా మధ్య జరుగుతున్న రెండవ 50 ఓవర్ల మ్యాచ్‌లో ఆడుతూ విరాట్ కోహ్లీ తన 53వ వన్డే సెంచరీని సాధించాడు. ఈ ఇన్నింగ్స్‌తో, అతను చరిత్రలో అత్యధిక వన్డే సెంచరీల రికార్డును తానే బద్దలు కొట్టాడు, 49 సెంచరీలతో రెండో స్థానంలో ఉన్న సచిన్ టెండూల్కర్ కంటే నాలుగు సెంచరీలు ముందంజలో ఉన్నాడు. ఈరోజు కోహ్లీ 90 బంతులు ఎదుర్కొని, రెగ్యులర్ స్ట్రైక్ రొటేషన్, హిట్టింగ్‌తో అద్భుతమైన సెంచరీ సాధించాడు. టాప్ 5లో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ మాత్రమే యాక్టివ్ ప్లేయర్లు, ఇప్పట్లో విరాట్ నెమ్మదించే సూచనలు కనిపించడం లేదు. అతను తన ఆటను ముగించే సమయానికి ఈ సంఖ్యను మరింత పెంచే అవకాశం ఉన్నట్టు స్పష్టమవుతోంది. మూడో స్థానంలో ఉన్న రోహిత్ కూడా తన సెంచరీల సంఖ్యను ఎంత పెంచినా మూడో స్థానం దాటి వెళ్లే అవకాశాలులేవు. రుతురాజ్ గైక్వాడ్ జాతీయ జట్టు తరపున తన తొలి సెంచరీని నమోదు చేయడం ద్వారా వ్యక్తిగత మైలురాయిని చేరుకున్నాడు. ఇండియా %ఇా% తరపున ఇంతకు ముందు సెంచరీలు చేశాడు, కానీ సీనియర్ జట్టు తరపున ఇది అతని తొలి సెంచరీ. న్యూ రాయ్‌పూర్‌లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో 77 బంతుల్లో 12 ఫోర్లు, 2 సిక్సర్లు బాది ఈ ఘనతను సాధించాడు.ఈ చిరస్మరణీయ సెంచరీ సాధించడంలో, గైక్వాడ్ విరాట్ కోహ్లీతో కలిసి 150 పరుగుల భాగస్వామ్యాన్ని కూడా నెలకొల్పాడు.



# మోహిత్ శర్మ క్రికెట్‌కు వీడ్కోలు



టీమిండియా వెటరన్ పేసర్ మోహిత్ శర్మ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. అంతర్జాతీయ క్రికెట్‌తో పాటు అన్ని ఫార్మాట్స్‌కు అధికారికంగా రిటైర్మెంట్ ప్రకటిస్తున్నానని తెలిపాడు. బుధవారం ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ ద్వారా 37 ఏళ్ల మోహిత్ శర్మ తన నిర్ణయాన్ని వెల్లడించాడు.'ఈ రోజు నేను అన్ని ఫార్మాట్లకు వీడ్కోలు పలుకుతున్నాను. హర్యానాకు ప్రాతినిథ్యం వహించడం నుంచి భారత్ జెర్సీ ధరించి ఐపీఎల్ ఆడేవరకు సాగిన నా ప్రయాణం నాకు దక్కిన వరం.'అని మోహిత్ శర్మ పేర్కొన్నాడు. మోహిత్ శర్మ రిటైర్మెంట్‌పై తన చివరి ఐపీఎల్ టీమ్ ఢిల్లీ క్యాపిటల్స్ స్పందించింది. 'మీ బ్యాక్-ఆఫ్-ది-హ్యాండ్ స్లోయర్ బంతులతో డెత్ ఓవర్లలో బౌలింగ్‌ను విప్లవాత్మకం చేశారు. గొప్ప కెరీర్‌కు అభినందనలు, మోహిత్ భాయ్' అని ప్రశంసించింది.అంతర్జాతీయ క్రికెట్‌లో మోహిత్ శర్మ సుదీర్ఘ కాలం ఆడకపోయినప్పటికీ బౌలర్‌గా తనదైన ముద్ర వేసుకున్నాడు. హర్యానాతో దేశవాళీ క్రికెట్ కెరీర్ ప్రారంభించిన మోహిత్ శర్మ.. భారత్‌కు కూడా ప్రాతినిథ్యం వహించాడు. కానీ ఐపీఎల్ 2013లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున మెరుగైన ప్రదర్శన చేయడంతోనే అతనికి గుర్తింపు లభించింది. ముఖ్యంగా డెత్ ఓవర్ల స్పెషలిస్ట్‌గా అతనికి ప్రత్యేక గుర్తింపు ఉంది. భారత్ తరపున 2013లో జింబాబ్వేతో జరిగిన వన్డే మ్యాచ్‌తో మోహిత్ శర్మ అరంగేట్రం చేశాడు. 2015 వన్డే ప్రపంచకప్ జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. భారత్ తరపున 26 వన్డేలు ఆడి 31 వికెట్లు, 6 టీ20ల్లో 6 వికెట్లు తీసాడు. 2015లోనే మోహిత్ శర్మ అంతర్జాతీయ కెరీర్ ముగిసింది. ఆ తర్వాత అతనికి అవకాశాలు రాలేదు. చివరిసారిగా అతను సౌతాఫ్రికాతో 2015లో వన్డే మ్యాచ్ ఆడాడు. ఐపీఎల్‌లో మోహిత్ శర్మ చెన్నై సూపర్ కింగ్స్ (2013-2015, 2019), పంజాబ్ కింగ్స్ (2016-2018), ఢిల్లీ క్యాపిటల్స్ (2020), గుజరాత్ టైటాన్స్ (2023-2024) తరపున ఆడాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు ప్రాతినిథ్యం వహించాడు. ఐపీఎల్‌లో మొత్తం 120 మ్యాచ్‌లు ఆడిన మోహిత్.. 134 వికెట్లు పడగొట్టాడు.

# తిరిగి టీంలోకి వచ్చిన శుభ్‌మన్

## టీ20 సిరీస్‌కు ఇండియా జట్టు ప్రకటన

దక్షిణాఫ్రికాతో జరిగే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు బీసీసీఐ భారత జట్టును ప్రకటించింది. మెడ గాయం కారణంగా దక్షిణాఫ్రికాతో జరిగే వన్డే సిరీస్‌కు దూరమైన వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తిరిగి జట్టులోకి వచ్చాడు. సూర్యకుమార్ యాదవ్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారు. దక్షిణాఫ్రికా ప్రస్తుతం టీమిండియా వన్డేలు ఆడుతోంది. రెండో వన్డే రాయ్‌పూర్‌లో జరుగుతోంది. మూడో వన్డే ఆరో తేదీ విశాఖలో జరగనుంది. ఈ సిరీస్‌కు రాహుల్ జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడు. భారత్, దక్షిణాఫ్రికా మధ్య జరిగే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ డిసెంబర్ 9 నుంచి డిసెంబర్ 19 వరకు జరుగుతుంది. డిసెంబర్ 9 నుంచి ప్రారంభమయ్యే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు బీసీసీఐ 15 మంది సభ్యుల భారత జట్టును ప్రకటించింది. 2025 ఆసియా కప్‌లో ఆడిన జట్టునే సెలక్టర్లు ఎంపిక చేశారు. వరుణ్ చక్రవర్తి, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్ నలుగురు స్పిన్నర్లు. అదనంగా, 15 మంది సభ్యుల జట్టులో ముగ్గురు ఫాస్ట్ బౌలర్లు ఉన్నారు: జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా. బ్యాటింగ్ విభాగంలో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేష్ శర్మ, సంజూ శాంసన్ ఉన్నారు. జితేష్, శాంసన్ ఇద్దరు వికెట్ కీపర్లు. దక్షిణాఫ్రికాతో జరిగే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు భారత జట్టు - సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివం దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ, సంజు శామ్సన్, జస్‌ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్ భారత్-దక్షిణాఫ్రికా మధ్య ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో తొలి మ్యాచ్ డిసెంబర్ 9న కటక్‌లో జరుగుతుంది. రెండో టీ20 మ్యాచ్ డిసెంబర్ 11న న్యూ చండీగఢ్‌లో, మూడో టీ20 మ్యాచ్ డిసెంబర్ 14న ధర్మశాలలో జరుగుతుంది. నాలుగో టీ20 మ్యాచ్ డిసెంబర్ 17న లక్నోలో, చివరి, ఐదవ టీ20 మ్యాచ్ డిసెంబర్ 19న అహ్మదాబాద్‌లో జరుగుతుంది.

# స్వదేశంలో కోహ్లీ 6,500 వన్డే పరుగులు



దక్షిణాఫ్రికాతో జరుగుతోన్న రెండో వన్డేలో టీమ్‌ఇండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ మరో ఘనత సాధించాడు. మొన్న రాంచీలో జరిగిన తొలి వన్డేలో సెంచరీ సాధించిన కోహ్లీ.. ఇప్పుడు రెండో వన్డేలోనూ సెంచరీతో అదరగొట్టాడు. దీంతో వన్డేల్లో అత్యధిక శతకాలు సాధించిన రెండో బ్యాటర్‌గా ఘనత సాధించడం సహా స్వదేశంలో 6,500 వన్డే పరుగులు చేసిన రెండవ బ్యాటర్‌గానూ నిలిచాడు. రాయ్‌పూర్‌లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ అంతర్జాతీయ స్టేడియంలో దక్షిణాఫ్రికాతో జరిగిన 2వ వన్డేలో కోహ్లీ ఈ మైలురాయిని చేరుకున్నాడు. అయితే కోహ్లీ కంటే ముందు అత్యధిక సెంచరీలు, స్వదేశంలో 6,500 పరుగులు రాబట్టిన బ్యాటర్ల లిస్టులో మాస్టర్ బ్లాస్టర్ సచిన టెండూల్కర్ ముందున్నాడు. ఆ తర్వాత రెండో స్థానంలో విరాట్ కోహ్లీ నిలిచాడు. రాయ్‌పూర్‌లో జరుగుతోన్న వన్డేలో కోహ్లీ తన 40వ పరుగుతో సచిన్ టెండూల్కర్ మైలురాయిని చేరుకున్నాడు. అయితే విరాట్ కోహ్లీ మాత్రం తన 126 మ్యాచ్ (123 ఇన్నింగ్స్)లో స్వదేశంలో జరిగిన వన్డే మ్యాచ్‌ల్లో 6,500 పరుగులు రాబట్టిన ఈ ఘనత సాధించడం గమనార్హం. అయితే సచిన్ టెండూల్కర్ మాత్రం తాను ఆడిన 164 స్వదేశీ వన్డేల్లో 48.11 సగటుతో 6,976 పరుగులు రాబట్టి ఆ జాబితాలో తొలిస్థానంలో ఉన్నాడు. సచిన్ కేవలం 20 సెంచరీలు, 38 హాఫ్ సెంచరీలు సాధించాడు. మరోవైపు విరాట్ కోహ్లీ ఇప్పటికే 25 సెంచరీలు సాధించి.. స్వదేశీ వన్డేల్లో అత్యధిక సెంచరీలు సాధించిన బ్యాటర్‌గా నిలిచాడు. విరాట్ కోహ్లీ, సచిన టెండూల్కర్ తప్ప మరెవరూ టీమ్‌ఇండియా బ్యాటర్లు స్వదేశంలో జరిగిన వన్డేల్లో 5,500 పరుగులు చేయకపోవడం గమనార్హం. ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ 5,406 రన్స్ చేసి ఈ జాబితాలో కోహ్లీ కంటే వెనుక స్థానంలో ఉన్నాడు. అదే విధంగా స్వదేశంలో 5,000 కంటే ఎక్కువ పరుగులు చేసిన మరో ఆటగాడిగా జాక్వెస్ కల్లిస్ కూడా ఈ జాబితాలో ఉన్నాడు. క్రికెట్ గణాంకాల ప్రకారం.. స్వదేశంలో వన్డేల్లో విజయవంతమైన రన్-ఛేజింగ్‌లలో కోహ్లీ అత్యధిక పరుగులు సాధించాడు. ఈ విషయంలో అతను 82.12 సగటుతో (11 సెంచరీలు) 2,710 పరుగులు సాధించాడు. సచిన్ 2,308 పరుగులతో కోహ్లీ తర్వాతి స్థానంలో ఉన్నాడు.





## వర్కింగ్ అవర్స్‌తో సినిమా నడవదు
## ఔట్‌పుట్ రావాలంటే..సమిష్టిగా పనిచేయాల్సిందే

### తాజాగా నటులు రానా, దుల్కర్ సల్మాన్ వ్యాఖ్యలు

బాలీవుడ్ స్టార్ నటి దీపికా పదుకొణెళి ఇటీవల వర్కింగ్ అవర్స్‌పై చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా చర్చకు దారి తీశాయి. రోజుకు ఎనిమిది గంటల పని చాలు..అతిగా వర్క్ చేయడం ఆరోగ్యానికి మంచిది కాదు అని ఆమె చెప్పిన మాటలు హాట్ టాపిక్ అయ్యాయి. ఈ వ్యాఖ్యల కారణంగా ఆమెను 'స్పిరిట్', 'కల్కి 2' ప్రాజెక్టుల నుంచి తప్పించేశారని వచ్చిన వార్తలు మరింత వివాదాన్ని రేకెత్తించాయి. జీవితం–పని మధ్య బ్యాలెన్స్ చాలా అవసరం అని దీపిక చెప్పిన మాటలకి పలువురు సెలబ్రిటీలు ఆమెకు మద్దతు తెలిపారు. మనసు, శరీరం ఒత్తిడిలో ఉన్నప్పుడు మంచి అవుట్‌పుట్ సాధ్యం కాదని కూడా ఆమె స్పష్టం చేశారు.అయితే ఈ వివాదంపై నటుడు దగ్గుబాటి రానా తాజాగా స్పందించారు. సినిమా ఇండస్ట్రీ సాధారణ ఉద్యోగం కాదు. నటన ఒక లైఫ్‌స్టైల్. ఎనిమిది గంటలు కూర్చొని అద్భుతమైన అవుట్‌పుట్ ఇచ్చే ఫీల్డ్ ఇది కాదని రానా వెల్లడించారు. ఒక మంచి సీన్ రావాలంటే కెమెరా నుంచి లైటింగ్ వరకు, నటీనటులు నుంచి టెక్నీషియన్ల వరకూ అందరూ సమయం పట్టించుకోకుండా అంకితభావంతో పని చేస్తారని ఆయన అన్నారు. ఇక్కడ 8 గంటల రూల్ ప్రాక్టికల్‌గా చాలా కష్టం అని స్పష్టం చేశారు. నటుడు దుల్కర్ సల్మాన్ కూడా ఈ విషయంపై తన అభిప్రాయం వ్యక్తం చేశారు. వివిధ పరిశ్రమలలో వర్క్ మోడల్ ఒక్కో రకంగా ఉంటుంది. తెలుగులో మహానటి చేస్తున్నప్పుడు కొన్నిసార్లు సాయంత్రం ఆరు గంటలకే షూటింగ్ అయిపోయేది. తమిళంలో పరిస్థితి కొంచెం వేరుగా ఉంటుంది. ఆదివారాలు కూడా సెలవు ఇస్తారు. ఒక రోజు అతిగా పనిచేయడం కంటే, రోజూ కొంచెం అదనంగా పనిచేయడం బెస్ట్ అని దుల్కర్ స్పష్టం చేశారు. ఇండస్ట్రీ ధోరణి, ప్రాజెక్ట్ డిమాండ్స్ మీద వర్కింగ్ అవర్స్ ఆధారపడి ఉంటాయి అని ఆయన స్పష్టం చేశారు.మలయాళంలో షూటింగ్ ప్రారంభించిన తర్వాత ఎప్పుడు పూర్తి చేస్తారో కూడా తెలియదు.. ఇక తమిళంలో ఈ పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంటుంది. ఒక రోజు అదనపు షూటింగ్ కంటే.. రోజూ కొన్ని గంటలు అదనంగా పనిచేయడం సులువే కదా' అని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దీపికా పదుకొణెళి వ్యాఖ్యలపై రానా,దుల్కర్ స్పందించడంతో సినీ పరిశ్రమలో వర్కింగ్ అవర్స్‌పై చర్చ మళ్లీ హాట్ టాపిక్‌గా మారింది.

## ఐటమ్ సాంగ్‌లతో పూజ అదుర్స్
## అల్లు అర్జున్-అట్లీ సినిమాలో ఛాన్స్ వచ్చినట్లు ప్రచారం


తెలుగు సినీ పరిశ్రమలో ఒకప్పుడు టాప్ హీరోలందరి సరసన వరుసగా నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న పూజా హెగ్డే, గత కొన్నేళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఆమె నటించిన కొన్ని పెద్ద సినిమాలు ఆశించిన స్థాయిలో ఆడకపోయినా స్టార్ ఇమేజ్ ఏమాత్రం తగ్గలేదు. గ్లామర్, డాన్స్, స్క్రీన్ ప్రెజెన్స్ లాంటి అంశాల్లో పూజాతో సరితూగే వారు లేరని చెప్పాలి. అల్లు అర్జున్, మహేశ్ బాబు, జూనియర్ ఎన్టీఆర్, ప్రభాస్, రామ్ చరణ్ వంటి అగ్రనటులతో నటించటం ఆమె కెరీర్‌కే ప్రత్యేక గుర్తింపునిచ్చింది వరుస ఫ్లాప్‌ల వల్ల లీడ్ రోల్స్ తగ్గినా, పూజా మాత్రం వెనక్కి తగ్గలేదు. హీరోయిన్‌గా కాకపోయినా, స్పెషల్ సాంగ్స్, స్పెషల్ రోల్స్ చేసుకుంటూ తన స్టార్ ప్రెజెన్స్‌ను కొనసాగించాలని నిర్ణయించుకుంది. 'కూలీ' సినిమాలో 'మోనిక' సాంగ్ విజయంతో పూజా మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. ఆమె డాన్స్, లుక్స్, గ్లామర్ ఆ పాటను దక్షిణాది వ్యాప్తంగా వైరల్ చేశాయి. ఈ సాంగ్ హిట్ తర్వాత పూజాకు స్పెషల్ సాంగ్ ఆఫర్లు వరుసగా వస్తున్నాయి. ఇండస్ట్రీ టాక్ ప్రకారం, అల్లు అర్జున్, అట్లీ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ ప్రాజెక్ట్‌లోని ప్రత్యేక గీతం కోసం పూజా హెగ్డేను ఫైనల్ చేసినట్లు సమాచారం. ఈ సాంగ్ కోసం ఆమెకు రూ.5 కోట్లు పారితోషికం ఆఫర్ చేసినట్లు టాలీవుడ్ సర్కిల్స్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి.. ఒక ఐటెమ్ సాంగ్‌కి ఇది అరుదైన భారీ రేమ్యునరేషన్. ఇది పూజా మార్కెట్ ఇంకా బలంగానే ఉందని మరోసారి నిరూపిస్తోంది. సినిమా అవకాశాలు తగ్గినా, సోషల్ మీడియాలో మాత్రం పూజా హాట్ ఫేవరెట్. 2010లో మిస్ ఇండియా పోటీలో రెండోస్థానం సాధించి గ్లామర్ రంగంలోకి అడుగుపెట్టిన పూజా హెగ్డే 2012లో తమిళం 'ముగమూడి' ద్వారా సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. 2014లో వరుణ్ తేజ్ సరసన 'ముకుంద' తో టాలీవుడ్‌కి పరిచయం కాగా, ఆ తర్వాత 'ఒక లైలా కోసం', బాలీవుడ్‌లో 'మోహెంజో దారో' వంటి సినిమాలతో ప్రయాణం కొనసాగించింది.



## ఐఎండీబీ పాపులర్ నటులు, దర్శకుల జాబితా

సైయారా నటులు, దర్శకుడికి తొలిస్థానం
తెలుగు నుంచి చోటు దక్కించుకోని తెలుగు స్టార్స్

సినిమాలకు సంబంధించి రేటింగ్ పరంగా అత్యంత విశ్వసనీయత కలిగిన ఆన్‌లైన్ వేదికగా పేరున్న ఇంటర్నెట్ మూవీ డేటా బేస్ ఐఎండీబీ ప్రతి ఏడాది సినిమాలతో పాటు తారలకు సంబంధించి వివిధ కేటగిరీలలో ప్రేక్షకాదరణ పొందిన జాబితాను ప్రకటిస్తున్నది. తాజాగా ఈ ఏడాది పాపులర్‌గా నిలిచిన తారల జాబితాను విడుదల చేసింది. ఇందులో తెలుగు నుంచి ఒక్కరు కూడా చోటు దక్కించుకోక పోవడం విశేషం. సైయారా సినిమాతో సూపర్ హిట్ అందుకున్న బాలీవుడ్ యువ నటులు ఆహన్ పాండే, అనిత్ పడ్డా.. వరుసగా మొదటి రెండు స్థానాలను కైవసం చేసుకున్నారు. మోహిత్ సూరి దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్‌ను అందుకుంది. ఇక కూలీ కామియోతో మెరిసిన ఆమిర్ ఖాన్ ఈ ఏడాది మోస్ట్ పాపులర్ తారల జాబితాలో మూడవ స్థానంలో నిలిచాడు. హోమ్ బౌండ్ సినిమాతో మెప్పించిన ఇషాన్ ఖట్టర్ నాలుగవ స్థానంలో నిలువగా.. బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్ సినిమాతో అలరించిన నటుడు లక్ష్య ఐదవ స్థానంలో దక్కించుకున్నాడు.






## ప్రియాంక చోప్రాకు కల్కిలో ఆఫర్?

ప్రపంచవ్యాప్తంగా స్టార్‌డమ్ సంపాదించిన గ్లోబల్ ఐకాన్ ప్రియాంక చోప్రాకు తెలుగు ప్రేక్షకులలోను ప్రత్యేక గుర్తింపు ఉంది. మోడల్‌గా కెరీర్ ప్రారంభించి, ఆ తర్వాత బాలీవుడ్ నుంచి హాలీవుడ్ వరకు తనదైన ముద్ర వేసుకున్న ఆమె మహేష్ బాబు- ఎస్.ఎస్.రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ చిత్రం వారణాసిలో మందాకిని అనే కీలక పాత్రలో కనిపించనున్నారు. మహేష్ బాబు కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాకు కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఈవెంట్‌లో ప్రియాంక తన లుక్‌తో ఆకట్టుకుంది. అయితే ఒకవైపు వారణాసి చిత్రం చేస్తున్న ప్రియాంక చోప్రా ఇప్పుడు మరో తెలుగు సినిమాకి సైన్ చేసిందని అంటున్నారు. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కనున్న కల్కి 2 కోసం ఆమెని సంప్రదించగా దానికి ప్రియాంక గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని అంటున్నారు. కల్కి తొలి పార్ట్‌లో నటించిన దీపికా పదుకొణెళి పలు కారణాల వలన తప్పుకోవడంతో ఆ స్థానంలో ప్రియాంకని తీసుకుంటున్నట్లు టాక్.సీక్వెల్‌లో కమల్ హాసన్ విలన్‌గా కనిపించి తన నటనతో ప్రేక్షకుల మైండ్ బ్లాక్ చేయనున్నాడు. సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి. మరి ప్రియాంక ఇందులో నటించనుందని వస్తున్న వార్తలలో నిజం ఎంత ఉందనేది తెలియాల్సి ఉంది.

